


వివాహేతర సంబంధానికి కుటుంబం బలి

● ముగ్గురు పిల్లలతో సహా నీటిలో దూకి తల్లి ఆత్మహత్య

గాలివీడు, ఏప్రిల్ 20: ఎంతో అన్యోన్యంగా సాగుతున్న ఆ కుటుంబంలో వివాహేతర సంబంధం ఒక్కసారిగా కలకలం రేపింది. ముగ్గురు పిల్లలు ఉన్న ఆ కుటుంబ పెద్ద మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీనిని తట్టుకోలేక అభం శుభం తెలియని చిన్నారులతో కలిసి ఆ తల్లి గండిమడుగులోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన మండల కేంద్రమైన గాలివీడులో జరిగింది. వేముల విక్రమ్ అనే వ్యక్తికి రామాపురం మండలం చిట్లూరు పంచాయతీకి చెందిన నాగరాణి (30)తో 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి నవ్యశ్రీ (10), దినేశ్ (6,) జాన్వి (3) పిల్లలు ఉన్నారు. గ్రామవలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న విక్రమ్ భార్య నాగమణి, ముగ్గురు పిల్లలతో కలిసి మండల కేంద్రంలోని చిలకలూరిపేటలో నివాసముంటున్నారు. మద్యానికి బానిసై రెండేళ్ల నుంచి వేరే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగించాడు. ఇదే విషయమై పలుమార్లు భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళకు బిడ్డ కూడా పుట్టినట్లు తెలియడంతో ఈ విషయంపై శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య మరొకసారి పెద్దఎత్తున గొడవ జరిగినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన నాగరాణి వెలిగల్లు ప్రాజెక్టుకు దిగువన ఉన్న గండిమడుగులో తన ముగ్గురు పిల్లలను అందులో తోసేసి అనంతరం ఆమె కూడా అందులో దూకి మృతి చెందినట్లు తెలిపారు. జాలర్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి రవణమ్మ ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త విక్రమ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటప్రసాద్ తెలిపారు.

పన్నేసి.. పిండేసి..

● పట్టణ వాసులపై జగనన్న బాదుడే బాదుడు ● నాలుగేళ్లుగా ఏటా 15శాతం ఆస్తి పన్ను పెంపు ● కార్పొరేషన్, మున్సిపాలిటీ ప్రజలపై మోయలేని భారం



కడప, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అగ్గిపుల్ల, కుక్కపిల్ల కవితకు కాదేదీ అనర్హం అన్నాడు ఓ కవి. అచ్చం సీఎం జగన్ ఇదే కవితను ఫాలో అవుతున్నట్లు ఉన్నాడు. అభివృద్ధి ఎలాగూ లేదు, ఖజానా నింపుకొనేందుకు, అప్పులు తెచ్చుకునేందుకు ఎడాపెడా పన్నులు బాదేస్తున్నారు. ఈ మధ్య జగన్ ఓట్ల కోసం మీకు మంచి జరిగి ఉంటే నాకు ఓటు వేయాలని బురిడి మాటలు చెబుతున్నారు. అంటే నేను బటన్ నొక్కాను మీకు డబ్బులు పడ్డాయి అనుకుంటున్నారేమో... మంచి ఎంతమందికి జరిగిందో కానీ పన్నుల భారం మాత్రం అంటే చెడు అందరిమీద పడ్డట్లు ఉంది. పథకాలు కొందరికైతే అందరిపై భారం మోపేశారు. ఇక పట్టణ వాసులపై జగన్ బాదుడు మామూలుగా లేదు. ఆస్తి పన్ను పెంచవద్దని పౌరసమాజం మొత్తుకున్నా పట్టించుకోలేదు. ప్రభుత్వం ఏదైనా ఒక జీఓను తీసుకొచ్చినపుడు జనం నుంచి వ్యతిరేకత వస్తే వాటిని ఉపసంహరించుకోవడం నిన్నటి దాకా జరిగేది. జగన్ అంతా రివర్స్ కదా.. నా రాజ్యంలో నా ఉత్తర్వులను, నా మాటలను, నా శాసనాన్ని ప్రశ్నించడానికి మీరెవరు అన్నట్లు జనం వద్దన్నా వాటినే కొనసాగిస్తూ రివర్స్ పాలన అందిస్తున్నారంటున్నారు. ఆస్తి పన్ను, చెత్త పన్ను అంటూ ఇలా ఎడాపెడా మున్సిపల్ కార్పొరేషన్ వారిపై మోపేశారు. ఇదేదో ఐదేళ్లకోసారి పెంచారనుకుంటే పప్పులో కాలేసినట్లే. గత నాలుగేళ్లుగా ఏటా 15శాతం ఆస్తిపన్ను పెరుగుతూనే వస్తోంది. కోట్లాది రూపాయల భారం జనంపై పడింది.

జిల్లాలో కడప కార్పొరేషన్, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు మున్సిపాలిటీలు, మైదుకూరు, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, కమలాపురం నగరపంచాయతీలు ఉన్నాయి. చంద్రబాబు హయాంలో వార్షిక అద్దె విలువ ఆధారంగా కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో ఐదేళ్లకోసారి ఆస్తి పన్ను పెంచేవారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే జరిగేది. అయితే జగన్ సీఎం అయిన తర్వాత వార్షిక అద్దె బదులు ఆస్తి మూలధనం ఆధారంగా పన్ను పెంచారు. స్టాంపు, రిజిస్ట్రేషన్‌శాఖ మార్కెట్ వాల్యు పెరిగినపుడల్లా ఇక్కడ పన్ను రేట్లు పెరుగుతూనే ఉంటాయి. దీంతో ఒక్కసారిగా పట్టణ వాసులపై పన్నుల భారం భారీగా పడిపోయింది. నాలుగేళ్లుగా పెరుగుతూనే వస్తోంది. ఉదాహరణకు సెంటు స్థలంలో ఉన్న ఇళ్ల మార్కెట్ వాల్యు రూ.10లక్షలు అనుకుందాం. అయితే ఆ ఇంటికి రూ.2లక్షలు విలువ చేసే పన్ను ఉందనుకుంటే రూ.10లక్షలు వచ్చే వరకు పెరుగుతూ వస్తుంది. గత నాలుగేళ్లుగా పన్ను పెరుగుతూ వస్తోంది. ఒక పక్క ఆస్తి పన్ను, మరోపక్క చెత్త పన్ను, ఖాళీ స్థలాల పన్ను ఇలా రకరకాల పన్నులు వేసి పట్టణ వాసులకు నరకం చూస్తున్నారు.

కడప కార్పొరేషన్‌లో 2019-20ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ప్రైవేటు అసెస్‌మెంట్లు 90,981 ఉండేవి. పన్ను డిమాండ్ రూ.50,51,54,585 ఉండేది. అయితే 2020-21కి అసెస్‌మెంట్లు 93203కు చేరుకోగా పన్ను డిమాండ్ రూ.56,91,89,440, 2021-22కు అసెస్‌మెంట్లు 95129 ఉండగా, పన్ను డిమాండ్ రూ.60,98,63,248 ఉండేది. 2022-23కు అసెస్‌మెంట్లు 97525 ఉంటే పన్ను డిమాండ్ రూ.74,58,30,894 ఉండేది. 2023-24కు అసెస్‌మెంట్లు 99787 పన్ను డిమాండ్ రూ.74,55,71,951 చేరుకుంది. ఇంక 2024-25లో అసెస్‌మెంట్లు 99787కుగాను పన్ను డిమాండ్ రూ.77.44 కోట్లకు చేరుకుంది. 2019 నుంచి 2024-25 నాలుగేళ్లలో 8806 భవనాలు మాత్రమే నిర్మాణాలు జరిగాయి. 2019-20లో పన్ను డిమాండ్ రూ.50,51,54,585 ఉంటే ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.77.44కోట్లకు చేరుకుంది. అంటే రూ.26కోట్లకు పైచిలుకు నాలుగేళ్లలో కడప కార్పొరేషన్ వాసులపై ఆస్తినపన్ను భారం పడింది. దీనికి అదనంగా చెత్త పన్ను, ఖాళీస్థలాల పన్ను కలుపుకుంటే కోట్ల రూపాయల భారం పడుతుంది. అదేవిధంగా అన్ని మున్సిపాలిటీల్లో పన్నులు వేశారు.

పులివెందులలో..

ఆర్థిక సంవత్సరం	అసెస్‌మెంట్లు	పన్ను డిమాండ్
2019-20	21950	రూ.3.84 కోట్లు
2020-21	21950	రూ.4.29 కోట్లు
2021-22	21950	రూ.4.34 కోట్లు
2022-23	21950	రూ.5.76 కోట్లు
2023-24	21950	రూ.6.49 కోట్లు

బద్వేలులో..

ఆర్థిక సంవత్సరం	అసెస్‌మెంట్లు	పన్ను డిమాండ్
2019-20	23540	రూ.6,76,22,892
2020-21	23804	రూ.7,48,61,542
2021-22	24085	రూ.8,54,62,581
2022-23	23577	రూ. 8,40,12,646
2023-24	24429	రూ.8,86,90,097
2024-25	24524	రూ.10,43,83,026

ప్రొద్దుటూరులో..

ఆర్థిక సంవత్సరం	అసెస్‌మెంట్లు	పన్ను డిమాండ్
2019-20	30978	రూ.13.53 కోట్లు
2020-21	31251	రూ.13.79 కోట్లు
2021-22	31562	రూ.14.46 కోట్లు
2022-23	32651	రూ.17.14 కోట్లు
2023-24	33175	రూ.18.45 కోట్లు

జమ్మలమడుగులో..

ఆర్థిక సంవత్సరం	అసెస్‌మెంట్లు	పన్ను డిమాండ్
2019-20	10910	రూ.1,27,73,000
2020-21	10955	రూ.1,29,70000
2021-22	11034	రూ.1,51,39000
2022-23	11215	రూ.1,99,11000
2023-24	11209	రూ.2,26,34000
2024-25	11249	రూ.2,41,94000

పన్నులతో చస్తున్నాం..



ఒకప్పుడు ఐదేళ్లకో, పదేళ్లకో ఆస్తిపన్ను పెంచేవారు. జగన్ సీఎం అయిన తర్వాత మార్కెట్ వాల్యు ప్రకారం పన్నులు పెంచుతున్నారు. ప్రతి ఏటా పన్నులు పెరుగుతూనే ఉన్నాయి. ఇలా పనులు పెంచుతూ పోతే ఎలా కట్టేది. పన్నులు కట్టలేక చస్తున్నాం.

-గోమేధికం సుదర్శన్, ప్రొద్దుటూరు

ఇవేం పన్నులురా నాయనా..



మున్సిపాలిటీలో ఉండాలంటే భయమేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పన్నులు పెంచేశారు. ఇంటి పన్ను, చెత్త పన్ను వేసి ప్రతి దానికి పన్నులు వేస్తున్నారు. గత ప్రభుత్వాలు ఎప్పుడు ఇలా పన్నుల భారం మోపలేదు.

- చౌడం జొల్లు వెంకటసుబ్బయ్య, గురవయ్యతోట, ప్రొద్దుటూరు.

కొంగు చాపి అడుగుతున్నాం..

మీ రాజశేఖర్ రెడ్డి బిడ్డను గెలిపించండి

- మీబిడ్డగా.. మీ సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తా
- వివేకాను ఏడుసార్లు నరికి నరికి చంపారు
- నేరస్తుడికి టికెట్టు ఎందుకిచ్చారో సమాధానం చెప్పాలి
- వివేకా వ్యక్తిగత జీవితాన్ని ప్రశ్నించే హక్కెవరిచ్చారు?
- న్యాయం వైపా లేక నేరం వైపో మీరే తేల్చుకోండి
- బహిరంగ సభలో వైఎస్ షర్మిలరెడ్డి
- ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



కడప ఎంపీగా వైఎస్ షర్మిలరెడ్డిని గెలిపించాలని కోరుతున్న డాక్టర్ సునీత

కడప(కలెక్టరేట్), ఏప్రిల్ 20: "కొంగు చాపి అడుగుతున్నాం.. కడప ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న మీ రాజశేఖర్ రెడ్డి బిడ్డనైన నన్ను గెలిపిస్తే.. మీబిడ్డగా, మీ అందరిలో ఒకరిగా మీ సమస్యల కోసం పోరాడతా" అని పీసీసీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలరెడ్డి జిల్లా ప్రజలను కోరారు.

శనివారం ముందుగా ఆమె ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్నారు. తన నామినేషన్ పత్రాలను తండ్రి సమాధి వద్ద ఉంచి ఆశీర్వాదం పొందారు. భర్త అనిల్‌కుమార్, డాక్టర్ సునీత, పీసీసీ మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డితో కలిసి నివాళులు అర్పించి ప్రార్థనలు చేశారు. అనంతరం కడప కలెక్టరేట్ వద్దకు వచ్చి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయరామరాజుకు నామినేషన్ పత్రాలు అందించారు.

నామినేషన్ దాఖలు చేశాక కలెక్టరేట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ సర్కిల్ వద్ద హాజరైన వేలాదిమంది జనాన్ని ఉద్దేశించి వైఎస్ షర్మిలరెడ్డి మాట్లాడుతూ.. ఐదేళ్ల కిందట పులివెందులలో మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగిందన్నారు. క్రూరంగా, ఘోరంగా ఏడుసార్లు నరికి చంపినా ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటికి సొంత చిన్నాయన విషయంలో దోషులకు అండగా ఉండి న్యాయం జరగకుండా చేశారని విమర్శించారు. వివేకా బిడ్డ, తన చెల్లెలు సునీత న్యాయం కోసం తొక్కని గడప లేదన్నారు. సీబీఐ నేరస్తుడని చెబుతున్నా.. వైఎస్ అవినాశ్‌రెడ్డిని కాపాడడమే కాకుండా మళ్లీ ఎంపి టికెట్టు ఎందుకు ఇచ్చారో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. న్యాయం, ధర్మం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నా అన్నారు. ఐదేళ్ల సునీత పోరాటంలో న్యాయం జరిగితే ఎన్నికల్లో పోటీ చేసేదాన్ని కాదన్నారు. ప్రజా కోర్టులో న్యాయం కోసం కొంగు చాచి అడుగుతున్నా.. జరగనున్న ఎన్నికల్లో మీ రాజశేఖర్ బిడ్డనైన తనను హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. జగన్‌మోహనరెడ్డికి చిన్న రాయి తగిలి గాయమైతే దానిని హత్యాయత్నంగా జగన్ పత్రికలో రాయడం సిగ్గు చేటన్నారు. వివేకా చిన్నాన్నను ఏడుసార్లు నరికి నరికి చంపితే గుండెపోటని ఎందుకు చెప్పారో సమాధానం చెప్పాలన్నారు. వ్యక్తిగత జీవితాలను గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదన్నారు. అయితే వివేకా విషయంలో 500 సార్లకు తక్కువ కాకుండా చనిపోయిన వ్యక్తిని గూర్చి దూషణలకు దిగడం, వ్యక్తిత్వాన్ని తక్కువచేసి మాట్లాడడం అవినాశ్ కోసమా? అని ప్రశ్నించారు.

కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా అఫ్జల్ ఖాన్

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం ఆయన షర్మిలరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె అఫ్జల్‌ఖాన్‌కు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆయనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అవినాశ్‌కు ఎంపీ పదవి వివేకా భిక్ష: డాక్టర్ సునీత

వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని, వివేకానందరెడ్డిని కాంగ్రెస్‌లో మీరంతా బలపరిచారని అన్నారు. వీళ్ల కృషి ఫలితమే అవినాశ్‌రెడ్డి ఎంపీగా ఉన్నారని, అది వివేకానందరెడ్డి భిక్ష అన్నారు. అయినా కనికరం లేకుండా ఆయన చావుకు కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్ రెడ్డి ఈ కేసును తప్పుదోవ పట్టించారన్నారు. ఈ అరాచకం ఆగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, ఎంపీగా వైఎస్ షర్మిలరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేశు మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న వామపక్షనేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు.



తన నామినేషన్ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు నమస్కారం చేస్తున్న కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలరెడ్డి



కడపలో చెడ్డీ గ్యాంగ్..!

● సీసీ ఫుటేజీలో రికార్డు
● భయాందోళనలో నగర ప్రజలు



తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలో రికార్డయిన చెడ్డీ గ్యాంగ్ దొంగలు

కడప క్రైం, ఏప్రిల్ 20: ఎన్నికలకల కోడ్ అమలులోకి వచ్చింది. ఎక్కడ చూసినా ప్రజలు ఎన్నికల ప్రచారాలు, గెలుపు ఓటములపై చర్చించుకుంటున్నారు. ఇలాంటి సమయంలో కడప నగరంలో చెడ్డీ గ్యాంగ్ రాత్రివేళ సంచరిస్తున్నారన్న సమాచారంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దొంగలు తిరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉండడంతో అందులో ఈ దృశ్యాలు రికార్డు అయ్యాయి. చెడ్డీ గ్యాంగ్ అంటే రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల్లోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని రెక్కీ నిర్వహిస్తారు. అర్ధరాత్రి వీరంతా ఒకచోటుకు వెళ్లి.. అక్కడ వీరు వేసుకున్న డ్రస్సులు తీసివేసి, చెడ్డీలు ముఖానికి మాస్కులు పెట్టుకుని శరీరానికి ఆయిల్ పూసుకుని మారణాయుధాలతో చోరీలకు పాల్పడుతారు. వీరికి ఎవరైనా అడ్డు వస్తే వారి వద్ద ఉన్న ఇనుప రాడ్లతో దాడులు చేసి హత్యచేసేందుకు కూడా వెనుకాడరు. 5 నుంచి 10మంది కలసి చోరీలకు పాల్పడుతున్నట్లు కొన్ని సీసీ కెమెరాలలో రికార్డయింది. తమిళనాడు రాష్ట్రానికి చెందిన చెడ్డీ గ్యాంగ్‌లు కడపలో సంచరిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేటు స్కూల్ ప్రాంతంలో అర్ధరాత్రి ఈ గ్యాంగ్ తిరిగినట్లు సీసీ కెమెరాలో రికార్డయింది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కాలనీల్లో పోలీసు గస్తీని ఏర్పాటు చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కడపలో చెడ్డీగ్యాంగ్ తిరుగుతున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఎవరైనా రాత్రివేళల్లో తలుపులు కొట్టితే వెంటనే తలుపులు దీయకూడదని అంటున్నారు. అనుమానితులు సంచరిస్తూంటే తక్షణమే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌లో సద్వినియోగం చేసుకోండి

లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్ ఎంఎస్)ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఎవరైనా ఊర్లకు వెళ్లాల్సి వస్తే తక్షణమే వారు సంబంధిత పోలీసులకు సమాచారాన్ని ఇస్తే ఆ ఇంట్లో ఈ సిస్టం ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమారాలు అమర్చుతాం. ఎవరైనా ఆ ఇంట్లోకి అనుమానితులు ప్రవేశిస్తే 5నిమిషాల్లోనే వారిని అరెస్టు చేస్తాం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చుసుకోవాలి. కడపలో తమిళనాడుకు చెందిన ఓ గ్యాంగ్ తిరుగుతున్నట్లు సమాచారం వచ్చింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

- ఎండీ షరీఫ్, కడప డీఎస్పీ

మూడో రోజు 8 నామినేషన్లు

కడప(కలెక్టరేట్) ఏప్రిల్ 20: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మూడో రోజు శనివారం 8 నామినేషన్లు దాఖలయ్యాయి. కడప పార్లమెంట్ నియోజకవర్గానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు తన చాంబరులో నామినేషన్లు స్వీకరించారు.

అసెంబ్లీ నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్ ఖలు చేశారు. కడప పారమెంట్ నియోజకవర్గానికి వైఎస్ షర్మిలారెడ్డి (కాంగ్రెస్), ఇండిపెండింట్ అభ్యర్థిగా దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, మరో ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిన్నపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ అభ్యర్థిగా జక్కం వెంకట రమణ నామినేషన్లు దాఖలు చేశారు. జమ్మలమడుగు అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థులుగా కందవరం రమేష్, పీఆర్ ప్రమోద్ కుమార్‌రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పుత్తా లక్ష్మిరెడ్డి, జైభీంరావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా పనగాని కరుణా కర్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. కడప, బద్వేలు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల నియోజక వర్గాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు.

జగన్‌ది సైకో పాలన

● రాష్ట్రం సర్వనాశనం అయిపోయింది ● ఇక ఈ జన్మలో అధికారంలోకి రాలేడు
● హంతకుల కుటుంబం పోటీలో ఉంది
● మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి ● డీఎల్‌ను కలిసిన పుట్టా



డీఎల్‌ను శాలువాతో సత్కరిస్తున్న పుట్టా

ఖాజీపేట, ఏప్రిల్ 20: రాష్ట్రంలో సైకో పరిపాలన చేస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. శనివారం డీఎల్ స్వగృహంలో ఆయనను మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల గుచ్ఛం అందజేశారు. అనంతరం అభిమానుల కోసం ఇద్దరూ ప్రజారథం ఎక్కారు. ఈ సందర్భంగా డీఎల్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వలన తప్పుడు వ్యక్తిని కుర్చీలో కూర్చోపెట్టామన్నారు. వైసీపీకి మద్దతు ఇవ్వం తనకు ఇష్టంలేదని, కొంతమంది మన రెడ్డి అని చెప్పి ఒప్పించారని అన్నారు. అయితే అతని పరిపాలనలో ఏ రంగాన్ని అభివృద్ధి చేశాడో అర్థం కావడంలేదని, రాష్ట్రాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు. అంతేకాక ప్రజల సొమ్ము రూ.25 కోట్లు ఇచ్చి సర్వే చేయించి 22 ఎంపీ సీట్లు వస్తాయని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి సర్వేలు ప్రజలు నమ్మరన్నారు. తనకు తెలిసి ఇక ఈ జన్మలో జగన్ అధికారంలోకి రాలేడన్నారు. గత అయిదు సంవత్సరాల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. మరి ఎంపీకి అయితే హంతకుడు పోటీలో ఉన్నారన్నారు. వైసీపీకి మద్దతు ఇవ్వాలని హంతకుడి మామ, మరో హంతకుడు తన దగ్గరకు వచ్చారన్నారు. మావాడు హంతకుడు కాదంటే నేను నమ్ముతానా అన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఊహించని పరిణామాలు ఉంటాయన్నారు.

మృతిచెందిన వివేకానందరెడ్డిని చూసి గొడ్డలి పోటు అని చెప్పి, కోడికత్తి డ్రామా ఆడి గత ఎన్నికల్లో సింపతీ సంపాదించుకున్నారన్నారు. ఇప్పుడేమో గులకరాయి అని డ్రామా ఆడుతున్నారని ఇలాంటివి ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే బుద్ధిచెప్పే రోజులు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు పుట్టాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, కిశోర్ కుమార్‌రెడ్డి, బొగ్గుల చంద్ర ఓబుళరెడ్డి, ఫరూక్, జెండాల మాబాష, పిచ్చినాయుడు, హబీబ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే వన్నె.. బండారు రత్నసభాపతి



1973లో నాటి సీఎం జలగం వెంగళ్రావు రాజంపేటకు వచ్చిన సందర్భంగా అప్పటి ఎమ్మెల్యే బండారు రత్నసభాపతి

రాజంపేట, ఏప్రిల్ 20: రాష్ట్రంలో.. ఉమ్మడి కడప జిల్లాలోని రాజకీయాల్లో ఎప్పుడూ గుర్తుండిపోయే ఆదర్శ మహానేత, సోషలిస్ట్ ఉద్యమ నేత, మాజీ మంత్రి బండారు రత్నసభాపతి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తరానికంటే ముందు జిల్లా రాజకీయాల్లో ఆయన ఆదర్శ మార్క్.. తెలియనివారుండరు. ఆ నాడు ఆయన అసెంబ్లీకి వెళితే అటు పాలకపక్షంలో వణుకుపుట్టేది. ఆయన ఆదర్శాలు నేటికీ చిరస్మరణీయమే. నాటి అసెంబ్లీ సింహంలా గుర్తింపు పొందిన రాజంపేట రాజకీయ దురంధరుడు. ఆయన నేడు మన మధ్య లేకపోయినా జిల్లాలో రాజంపేటకు ఆల్విన్ కర్మాగారాన్ని తెప్పించిన గొప్ప నేత. కులమతాలకు అతీతంగా సోషలిస్ట్ భావాలను పుణికిపుచ్చుకొని బడుగు, బలహీన వర్గాలను ఆదరించిన గొప్పనాయకుడు. ఆ నాడూ ఆయన కులాలను దగ్గరకు రానివ్వలేదు. పేదరికమే తన కులమని భావించి అనేకమందికి ఉన్నత పదవులను రాజకీయంగా కల్పించారు. అనేక కీలక పదవులు అనుభవించి జిల్లా రాజకీయ ఆణిముత్యంలా గుర్తింపు పొందారు. ఆయన మూడు సార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర డీసీసీ బ్యాంకు చైర్మన్‌గా, బద్వేలు, రాజంపేట ఎమ్మెల్యేగా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగా ఎంతో గుర్తింపు పొందారు. అటువంటి నాయకుడు 1973వ సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ఉండగా సోషలిస్ట్ భావాలను ఆచరించే అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళ్రావును రాజంపేటకు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే నేటి అన్నమయ్య ప్రాజెక్టుకు ఆ నాడే అంకురార్పణ చేశారు. ఆ సందర్భంగా సుమారు 46 సంవత్సరాల కిందట ఆ నాడు తీసిన బ్లాక్ అండ్ వైట్ ఫోటో ఆంధ్రజ్యోతి మీ ముందుంచుతోంది.


ప్యాకేజీ ఇచ్చుకో... మద్దతు పుచ్చుకో...



రాజంపేట, ఏప్రిల్ 20: ఇప్పుడు రాజంపేట ప్రాంతంలో ఏ నోట చూసినా ప్యాకేజీ మాటే.. ఒక స్థాయి నాయకుడిని తనవైపుకు తిప్పుకోవాలంటే ప్యాకేజీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి. అంగబలం కలిగి సామాజికపరంగా ఓటుబ్యాంక్ కలిగిన నేతలను పలు దఫాలుగా సంప్రదించి తమవైపుకు తిప్పుకోవాలంటే నేతలకు చాలా కష్టంగా ఉంది. అందువల్ల ఏమీ చేయలేక వారికి అంతో ఇంతో ముట్టచెప్పడానికి ప్రధాన పార్టీ అభ్యర్థులు సిద్ధమైనట్లు సమాచారం. ఈ ప్యాకేజీలు కోట్లల్లో సాగుతున్నాయి. ఇటీవల ఒక మండల నాయకుడిని.. టికెట్టు దక్కించుకున్న ఓ నేత వెళ్లి మద్దతు కావాలని కోరారు. ఇందుకు ఆ నేత 'ఎందుకు నీకు మద్దతు ఇవ్వాలి.. వ్రతం చెడినా.. సుఖం దక్కాలి కదా.. నీకు మద్దతు ఇవ్వాలంటే నాకు వచ్చే ప్రయోజనమేంది..? పదవులు ఎట్లా ఇవ్వలేవ్.. నాకు పెద్దఎత్తున పైసలిస్తే నేను నిక్కచ్చిగా పనిచేసి నీకు మద్దతిస్తా... నీకు రాజకీయంగా బలం చేకూరుతుంది' అని చెప్పారు. ఈ విధంగా 50 శాతం మంది ప్యాకేజీ పైసలకే పడిపోతున్నారు. ఇందులో కొన్ని ప్యాకేజీలు కూడా ఓకే చేసి అనేక మందిని ఓ ప్రధాన పార్టీ తమవైపుకు తిప్పుకుంది. ఫలానా మండలంలో ఫలానా ఊర్లో ఓ కులనాయకుడు, ఓ పెద్దనాయకుడిని తమ వైపుకు తిప్పుకోవాలంటే ఎలా.. అని ప్రశ్న వచ్చినప్పుడు ఇక వెంటనే పుట్టుకొచ్చేది ప్యాకేజీ.. ఇందులో అనధికారికంగా తమకు అందుతున్న సమాచారం.. గల్లీ నేత అయితే ఒక రేటు.. గ్రామ నేత అయితే మరోరేటు... మండల నేత అయితే ఇంకో రేటు.. ఇది లక్షల్లోనే సాగుతుంది. రూ.లక్ష నుంచి అరకోటి వరకు ఈ ప్యాకేజీలు సాగుతున్నాయన్నది జోరుగా ప్రచారముంది. ఇక నియోజకవర్గంలోని ఒక మోస్తారు టికెట్టు వరకు వచ్చిన నేతలకైతే ఇది కోట్లలోనే సాగుతున్నట్లు సమాచారం. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో డబ్బు లేనిదే రాజకీయం లేదు. పైసలు లేనిదే పదవులు లేవు. ఇక పోటీ చేసే వారికైతే ఇది కోట్లల్లో సాగేతంతు అన్నది జగమెరిగిన సత్యం. ఇందులో భాగంగానే ఈ ప్యాకేజీ వ్యవహారం ఒక మోస్తరు నుంచి భారీగా జరగడం ఒక జూదాన్ని తలపిస్తుంది.

వరుసగా రెండోసారి.. ఇద్దరే...

● మదనపల్లెలో ఇద్దరే రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక



ఆలూరి నరసింగరావు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 20: మదనపల్లె నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వ్యక్తులుగా ఇద్దరే నిలిచారు. వారే ఆలూరి నరసింగరావు, రాటకొండ నారాయణరెడ్డి.




రాటకొండ నారాయణరెడ్డి

ఇప్పటి వరకు మదనపల్లె అసెంబ్లీకి 15 సార్లు ఎన్నికలు జరిగినా కేవలం ఆలూరి నరసింగరావు, నారాయణరెడ్డికి మాత్రమే వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యే అవకాశం దక్కింది. తరువాత జరిగిన ఎన్నికల్లో వరుసగా టికెట్లు రాక కొందరు, నియోజకవర్గ డీలిమిటేషన్ కారణంగా మరికొందరు రెండోసారి ఎన్నికయ్యే అవకాశాలు కోల్పోయారు. మద్రాస్ రాష్ట్రంలో ఉన్నప్పుడు 1952లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మదనపల్లె ఎమ్మెల్యేగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా దొడ్డా సీతారామయ్య గెలిచారు. తరువాత ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో 1957 సంవత్సరంలో ఐఎన్‌సీ తరఫున టి.గోపాలక్రిష్ణయ్య గుప్తా ఎమ్మెల్యేగా గెలిచారు. ఆంధ్రప్రదేశ్‌గా అవతరణ చెందాక 1962లో నిర్వహించిన ఎన్నికల్లో దొడ్డా సీతారామయ్య ఐఎన్‌సీ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. 1967లో ఆలూరి నరసింగరావు, 1972లో కూడా వరుసగా ఐఎన్‌సీ తరఫున ఆలూరి నరసింగరావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 1978 సంవత్సరంలో ఐఎన్‌సీ అభ్యర్థి గంగారపు వెంకటనారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 సంవత్సరంలో ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ తరఫున రాటకొండ నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పట్లో రాజకీయ సంక్షోభంతో 1985లో నిర్వహించిన ఉప ఎన్నికల్లో తిరిగి రాటకొండ నారాయణరెడ్డే టీడీపీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీని తరువాత 39 ఏళ్లుగా ఏ ఒక్కరు కూడా రెండోసారి వరుస ఎమ్మెల్యేగా గెలుపొందలేకపోయారు. 1989లో ఐఎన్‌సీ అభ్యర్థిగా ఆవుల మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 1994లో రాటకొండ కృష్ణసాగర్‌రెడ్డి, 1999లో రాటకొండ శోభ, 2004లో దొమ్మలపాటి రమేశ్ టీడీపీ అభ్యర్థులుగా నిలబడి విజయం సాధించారు. 2009లో ఐఎన్‌సీ అభ్యర్థి ఎం.షాజహాన్‌బాషా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి వైసీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో వైసీపీ అభ్యర్థి ఎం.నవాజ్‌బాషా ఎమ్మెల్యేగా గెలిచారు. కాగా 2024 ఎన్నికల్లో ఎవ్వరు గెలిచినా వరుసగా రెండోసారి ఎమ్మెల్యే చాన్స్ లేదు. వైసీపీ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే నవాజ్‌బాషా స్థానంలో నిస్సార్‌అహ్మద్ పోటీ చేస్తుండగా టీడీపీ తరఫున మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పోటీ చేస్తున్నారు.

పెద్ద రెడ్ల మధ్య పోటాపోటీ...

● నల్లారికి, పెద్దిరెడ్డిలకు సవాలుగా రాజంపేట ఎంపీ ఎన్నికలు
● ఎక్కువసార్లు ఇక్కడ బలిజ సామాజిక వర్గానిదే పైచేయి
● ప్రస్తుత ఎన్నికల్లో రెడ్ల మధ్యే ఢీ అంటే ఢీ...
● ఇటు చిత్తూరు, ఉమ్మడి కడప జిల్లాల్లోని నియోజకవర్గాల్లో ఈ పార్లమెంటులో ప్రాతినిధ్యం
● రాజంపేట పార్లమెంటుపై సింహావలోకం



రాజంపేట, ఏప్రిల్ 20: రాజంపేట పార్లమెంట్ ఎన్నికలు పెద్ద రెడ్ల మధ్యే పోటాపోటీగా జరగనున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలోనే పేరు గాంచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి, నేటి బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డికి, ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి రాజకీయ ప్రతిష్టతకు సవాలుగా నిలుస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉంటూ రాష్ట్ర విభజన తరువాత రాష్ట్ర రాజకీయాలకు దూరమైన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ ఎన్నికల్లో అనూహ్యంగా బీజేపీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఆసక్తిగా మారింది. అదే సమయంలో ఇప్పటికే రెండుసార్లు వరుసగా ఎంపీగా గెలుపొందిన పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి హ్యాట్రిక్ కొడతారా.. నల్లారి చేతిలో ఓటమి చెందుతారా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ప్రస్తుతం ఊహించని రాజకీయ పరిణామాల మధ్య బీజేపీ, టీడీపీ, జనసేన ఒక కూటమిగా మారాయి. ఆ కూటమి ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. అందువల్ల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, అటు బీజేపీ నాయకులు, ఇటు జనసేన పార్టీ నాయకులు ముగ్గురూ ఉమ్మడిగా కృషి చేస్తున్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని కొట్టగలిగే సత్తా నల్లారి కుటుంబానికి ఉందని అనాదిగా ఈ రెండు కుటుంబాలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తమ రాజకీయ ఆధిపత్యాన్ని చలాయిస్తున్నాయని అందువల్లే తిరిగి పార్టీలు టికెట్లు కేటాయించడంతో పోటీ రసకందాయంలో పడింది. ప్రధానంగా ఈ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీ ఓట్లు ఏ విధంగా మలుపు తిరుగుతాయో అన్నదానిపై గెలుపోటములు ఆధారపడి ఉన్నాయి. అయితే ఇరువురి మధ్య పోటీ ఆసక్తిగా మారి రాష్ట్ర రాజకీయాల్లో ఈ నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికలు రసవత్తరంగా మారాయి. గత పార్లమెంటు ఎన్నికలను ఒకసారి సింహావలోకనం చేసుకుంటే... అన్నమయ్య జిల్లాగా ఏర్పడిన ఈ పార్లమెంటు పరిధిలో ఆరు నియోజకవర్గాలు, చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం కలిపి మొత్తం ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాతో ఆలోచన చేస్తే చిత్తూరులోని నాలుగు నియోజకవర్గాలు, కడపలోని మూడు నియోజకవర్గాలు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఎక్కువ నియోజకవర్గాలు చిత్తూరు జిల్లా పరిధిలోకి రావడం వల్ల అక్కడ అభ్యర్థులకే ప్రాధాన్యతనిస్తూ ఇరువురిని పోటీలోకి దించారు. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు కడప జిల్లా నుంచి నాలుగు నియోజకవర్గాలు, చిత్తూరు జిల్లా నుంచి మూడు నియోజకవర్గాలు ఉండటం వల్ల ఎక్కువగా కడప జిల్లాకు సంబంధించిన వారినే ఎంపీ అభ్యర్థులుగా పోటీకి నిలబెట్టేవారు. ప్రస్తుతం నియోజకవర్గాల పునర్విభజన తరువాత చిత్తూరు జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు, కడప జిల్లాలో లక్కిరెడ్డిపల్లెను రద్దు చేసి మూడు నియోజకవర్గాలు చేయడం వల్ల పరిస్థితి తారుమారైంది. ఏదిఏమైనా ఈ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం రెండు జిల్లాల్లో ఉండటం, కడప జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం, రాయచోటి ఈ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె, పుంగనూరు చిత్తూరు జిల్లా పరిధిలోకి వస్తాయి.

రాజంపేట పార్లమెంట్ వ్యవహారాన్ని పరిశీలిస్తే... 1957లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా టి.ఎన్.విశ్వనాధరెడ్డి, 1962లో సి.ఎల్.నరసింహారెడ్డి, 1967, 71, 77, 80 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు పోతురాజు పార్థసారధి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు. 1984లో టీడీపీకి చెందిన సుగవాసి పాలకొండ్రాయుడు గెలుపొందారు. అనంతరం 1991, 96, 98, 99 ఎన్నికల్లో వరుసగా నాలుగు సార్లు సాయిప్రతాప్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొంది రికార్డు సృష్టించారు. 1990లో గునిపాటి రామయ్య టీడీపీ తరఫున గెలుపొందారు. 2004, 09ల్లో వరుస ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ తరఫున సాయిప్రతాప్ రెండుసార్లు గెలుపొందారు. మొత్తం ఆయన ఆరుసార్లు ఎంపీగా గెలుపొంది కొత్త చరిత్ర సృష్టించారు. 2014 ఎన్నికల్లో వైసీపీ తరఫున పి.వి.మిధున్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సమయంలో బీజేపీ తరఫున పురందేశ్వరి పోటీ చేయగా ఆమెకు 4,26,990 ఓట్లు రాగా మిధున్‌రెడ్డి 6,01,752 ఓట్లు దక్కగా మిధున్ రెడ్డి గెలుపొందారు. తిరిగి 2019 ఎన్నికల్లో మిధున్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి డి.కె.సత్యప్రభపై గెలుపొందారు. మిధున్‌రెడ్డికి 7,02,211 ఓట్లు రాగా సత్యప్రభకు 4,33,927 ఓట్లు దక్కాయి. మూడోసారి మిధున్‌రెడ్డి తిరిగి పోటీ చేస్తున్నారు. ఆది నుంచి ఈ స్థానంలో బలిజ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తులే ఎక్కువసార్లు ఎన్నికయ్యారు. 1962, 2014, 2019 ఎన్నికల్లో మాత్రం రెడ్ల సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులు ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లోనూ బలిజ సామాజికవర్గమే కీలకపాత్ర పోషిస్తోంది. ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో బలిజలు ఎక్కువ శాతం ఉండటం, రెడ్డి సామాజిక వర్గం రాజకీయ ఆధిపత్యం ఉండటంతో వారి మధ్యనే పోటీ సాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఒకసారి మినహా మిగిలిన అన్ని ఎన్నికల్లోనూ బలిజ అభ్యర్థులనే పోటీకి దింపింది. కాంగ్రెస్ పార్టీ ఇదే పద్ధతిని అవలంబించింది. కానీ వైసీపీ ఆవిర్భావం తరువాత పరిస్థితి మారింది. మిధున్‌రెడ్డి గత 2014, 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, వైసీపీ తరపున పోటీ చేస్తున్న మిధున్‌రెడ్డి ఇరువురు అభ్యర్థులు చిత్తూరు జిల్లాకు సంబంధించిన వారు అయి ఉండటం వల్ల ఎక్కువగా ఆ జిల్లా రాజకీయాలు ఈ పార్లమెంట్‌పై ప్రభావం చూపుతున్నాయి.

రాజంపేట పార్లమెంటు ఓటర్లు	
మొత్తం ఓటర్లు	: 16,39,605
నియోజకవర్గాలు	: 7
అన్నమయ్య జిల్లాలో	: 6
చిత్తూరు జిల్లాలో	: 1

నియోజకవర్గాల వారిగా ఓటర్లు	
పుంగనూరు	: 2,38,236
పీలేరు	: 2,32,631
కోడూరు (ఎస్సీ)	: 2,01,114
రాయచోటి	: 2,49,315
రాజంపేట	: 2,37,112
తంబళ్లపల్లె	: 2,21,146
మదనపల్లె	: 2,60,009

రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు		
సం..	గెలుపొందిన అభ్యర్థి	పార్టీ
1957	టి.ఎన్.విశ్వనాధరెడ్డి	కాంగ్రెస్
1962	సి.ఎల్.నరసింహారెడ్డి	స్వతంత్ర
1967	పోతురాజు పార్థసారధి	కాంగ్రెస్
1971	పోతురాజు పార్థసారధి	కాంగ్రెస్
1977	పోతురాజు పార్థసారధి	కాంగ్రెస్
1980	పోతురాజు పార్థసారధి	కాంగ్రెస్
1984	ఎస్.పాలకొండ్రాయుడు	టీడీపీ
1989	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్
1991	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్
1996	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్
1998	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్
1999	జి.రామయ్య	టీడీపీ
2004	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్
2009	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్
2014	పి.వి.మిధున్‌రెడ్డి	వైసీపీ
2019	పి.వి.మిధున్‌రెడ్డి	వైసీపీ



పి.పార్థసారధి



ఎ.సాయిప్రతాప్




పి.వి.మిధున్‌రెడ్డి



నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి

దీని మర్మమేమిటి చెప్మా....?!

● ఒకే రోజు నలుగురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్
● నలుగురూ వాల్మీకిపురం వాసులే



పీలేరు, ఏప్రిల్ 20: ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా నలుగురు. వీరందరూ వాల్మీకిపురం వాసులే. స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. దాని వెనుకున్న అంతరార్థం ఏమిటో అర్థం కాక అటు అధికారులు, ఇటు ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. వాల్మీకిపురం పట్టణానికి చెందిన వై.మహేశ్‌రెడ్డి, కె.బ్రహ్మయ్య ఆచారి, పలవలి రామకృష్ణారెడ్డి, కె.చిన్న రెడ్డప్పరెడ్డి శనివారం పీలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వారు తమ నామినేషన్ పత్రాలను పీలేరు ఆర్‌వో జేసీ ఫర్మాన్ అహ్మద్‌కు అందజేశారు. అయితే ఒకే ఊరికి చెందిన నలుగురు వ్యక్తులు ఒకేరోజు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. వీరంతా వైసీపీ మద్దతుదారులేనని, ఎన్నికలు, ఆ తరువాత జరిగే లెక్కింపు కార్యక్రమంలో సహాయకారిగా ఉండేందుకు, తమకు లెక్కకు మిక్కిలి ఏజెంట్లు సమకూర్చుకునేందుకు వైసీపీ నాయకులే వీరి దగ్గర స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేయించారని లోకల్ టాక్. అయితే వీరు చివరి దాకా బరిలో ఉంటారో, లేక మధ్యలో డ్రాప్ అవుతారో వేచి చూడాలి.


అనుమతి లేకుండా జగన్ సిద్ధం బ్యానర్

● ఆర్డీవో ఆదేశాలతో తొలగించిన ఎంసీసీ అధికారులు

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 20: మదనపల్లె మండలం సీటీఎం క్రాస్‌రోడ్డులో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వైసీపీ అధ్యక్షుడు జగన్ బొమ్మతో వున్న సిద్ధం బ్యానర్‌ను ఎంసీసీ అధికారులు తొలగించారు. ఇటీవల మదనపల్లె పట్టణం, మండలంలో సిద్ధం బ్యానర్ల ఏర్పాటుకు వైసీపీ నాయకులు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి తీసుకున్నారు. మదనపల్లె పట్టణంతో పాటు మండలంలో 12 చోట్ల సిద్ధం బ్యానర్ల ఏర్పాటుకు వైసీపీ నాయకులు అనుమతి తీసుకున్నారు. శనివారం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హరిప్రసాద్‌కు అందిన ఫిర్యాదుతో ఆయన ఆదేశాల మేరకు ఎంపీడీవో, ఎంసీసీ అధికాలు సీటీఎం క్రాస్‌రోడ్డులో ఓ మిద్దెపై ఏర్పాటు చేసి సిద్ధం బ్యానర్‌ను తొలగించారు. ఎన్నికల నియమావళి ప్రకారం సిద్ధం బ్యానర్ ఏర్పాటు చేసిన వారికి జరిమానా విధిస్తామన్నారు.



సీటీఎం క్రాస్‌రోడ్డులో ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన సిద్ధం బ్యానర్



సిద్ధం బ్యానర్ తొలగించిన తరువాత దృశ్యం

వైసీపీకి గుదిబండగా అలకపాన్పు

రాజంపేట, ఏప్రిల్ 20: రాజంపేట నియోజకవర్గంలో పెద్ద హాట్ టాపిక్‌గా ఉన్న రాజకీయ అంశం మేడా, ఆకేపాటి అన్నదమ్ముల అలకపాన్పు అంశం. వైసీపీలో ప్రధానమైన ఇరువురు నాయకులు జడ్పీ చైర్మన్, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మరో కీలక నాయకుడు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి. ఈ ఇరువురు నాయకులకు ప్రధానమైన సోదరులు ఇరువురు ఉన్నారు. వీరి అంశం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. ఇది టీడీపీకి బాగా కలిసివచ్చే అంశం. ఇప్పటికే వైసీపీ ప్రధాన నాయకులంతా టీడీపీ తీర్థం పుచ్చుకోవడంతో ఈ అంశం ఎక్కడ చూసినా ప్రధాన అంశంగా మారింది.



ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ముందుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి విషయానికి వస్తే ఆయనకు ఎమ్మెల్యే టికెట్టు దక్కలేదు. ఆయన సోదరుడు క్లాస్‌వన్ కాంట్రాక్టర్ మేడా రఘునాథరెడ్డి.. ఈయనకు ఇటీవలే వైసీపీ రాజ్యసభ పదవిని కట్టబెట్టి మల్లికార్జునరెడ్డికి ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వకుండా మొండి చేయి చూపింది. చేసేది లేక ఆయన తన తమ్ముడికి రాజ్యసభ స్థానం ఖరారయ్యే వరకు ఒకటి రెండు వైసీపీ సమావేశాల్లో పాల్గొని తూతూ మంత్రంగా సమావేశంలో ప్రసంగించారు. తన తమ్ముడికి రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తరువాత ఆ పార్టీలోనే ఉంటూ తాను చేయాల్సిన పనిని చకచకా పూర్తి చేశారు. ముచ్చటగా మూడు సార్లు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రధాన నాయకులను, సర్పంచ్‌లను, ఎంపీటీసీలను, కౌన్సిలర్లను తన మాజీ వర్గీయుడైన మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ పోలి సుబ్బారెడ్డి నేతృత్వంలో టీడీపీలో చేర్పించి తన రాజకీయ ప్రత్యర్థి అయిన ఆకేపాటి అమర్‌నాథరెడ్డిపై, వైసీపీపై తన అక్కసును తీర్చుకున్నారు. ప్రస్తుతం మల్లికార్జునరెడ్డి వైసీపీ ప్రచార కార్యక్రమాలకు, అమర్‌నాథరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కూడా రాకుండా ఎంచక్కా తన వ్యాపార కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. రాజ్యసభ సభ్యుడైన రఘునాథరెడ్డి తన అన్న మల్లికార్జునరెడ్డి నిర్వహిస్తున్న వ్యవహారాలను చూడడం తప్ప అడ్డగించుకోలేని పరిస్థితిలో ఉండిపోయారు.

అలకపాన్పుపై ఆకేపాటి మురళీ

ఇంకో ప్రధాన విషయం ఆకేపాటి అన్నదమ్ములది. ప్రస్తుతం ఆకేపాటి అమర్‌నాథరెడ్డి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన ప్రస్తుతం జడ్పీ చైర్మన్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే అమర్‌నాథరెడ్డి చిన్నాన్న ఆకేపాటి గోపాల్‌రెడ్డి కుమారుడైన శ్రీనివాసులరెడ్డి (మురళీ) అలక పాన్పుపై పార్టీ ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉండిపోయారు. నియోజకవర్గంలో ఆకేపాటి గోపాల్‌రెడ్డి అంటే తెలియని వారుండరు. ఆయన అమర్‌నాథరెడ్డికి స్వయాన చిన్నాన్న. గోపాల్‌రెడ్డి గతంలో టీడీపీ ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేయాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల వల్ల కుదరలేదు. ఆయన మరణం తరువాత ఆయన కుమారుడు శ్రీనివాసులరెడ్డి, ఆకేపాటి రంగారెడ్డి (మండల ఉపాధ్యక్షుడు) రాజకీయం నిర్వహిస్తున్నారు. శ్రీనివాసులరెడ్డికి తమ తండ్రి హయాం నుంచి బలమైన అనుచరగణం ఉంది. రాజంపేట, సుండుపల్లి మండలాలతో పాటు ఆకేపాడు చుట్టుపక్కల ఏడు గ్రామాలపై వీరి ఆధిపత్యం నియోజకవర్గ రాజకీయాలను శాసిస్తోంది. ఒక దశలో శ్రీనివాసులరెడ్డికి టీడీపీ ఎమ్మెల్యే టికెట్టు లభిస్తుందని అందరూ అనుకున్నారు. ఇంతలో టికెట్టు సుగవాసి బాలసుబ్రమణ్యంకు దక్కింది. ఆ విషయం అటుంచితే... వైసీపీ ఐదేళ్ల హయాంలో తమకు ఎటువంటి సముచిత స్థానం ఇవ్వలేదని, అటు ఎమ్మెల్యే, ఎంపీలు తమకు ప్రాధాన్యత కల్పించలేదని, ఇత్యాది కారణాలతో తన అన్న అమర్‌నాథరెడ్డికి టికెట్టు ఇచ్చినా.. ఆయన వెంట తమ్ముడు శ్రీనివాసులరెడ్డి నడవలేదు. అదే సమయంలో ఆయన రాజంపేటలో ఉంటున్నా వైసీపీ నాయకులతో కలిసి ప్రచారాలకూ వెళ్లలేదు. ఈ సమయంలో ఇటీవల తన తండ్రి గోపాల్‌రెడ్డికి ప్రీతిపాత్రుడైన మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అంతర్గతంగా మంతనాలు జరిపినట్లు సమాచారం. అవి ఏ మేరకు ఫలించాయనేది అటుంచితే శ్రీనివాసులరెడ్డి అలకపాన్పుపై ఉండటం వైసీపీకి శాపం కాగా, టీడీపీకి బాగా కలిసివచ్చే అంశమని పలువురు చర్చించుకుంటు న్నారు. కావున ప్రస్తుత తరుణంలో మేడా, ఇటు ఆకేపాటి అన్నదమ్ముల అలకపాన్పు అంశం నియోజకవర్గంలో పెద్ద హాట్ టాపిక్‌గా మారింది.



ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి

ఎంతో ఖ్యాతిగాంచిన ఏపీఎస్ఆర్టీసీ సంస్థ. ప్రజారవాణా సంస్థగా గిన్నిస్‌బుక్‌లో స్థానం సంపాదించుకుంది. ఇంతటి ఖ్యాతి గాంచిన ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేస్తామని దానిని ప్రజా రవాణా సంస్థగా పేరు మాత్రమే మార్చి ప్రగతి రథ చక్రాలకు జగన్‌మోహన్‌రెడ్డి కళ్లెం వేశారు. ఐదేళ్లలో ఆర్టీసిని ఎంత నిర్వీర్యం చేయాలో అంతా చేశారు. ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటిస్తూ కొత్త బస్సుల కొనుగోలు మొదలు ఉద్యోగులకు అదనపు ప్రయోజనాలు కల్పిస్తామని నమ్మబలికి వారిని నిండామోసగించింది జగన్ ప్రభుత్వం. ఒక్క అవకాశం ఇస్తే నేనేంటో నిరూపిస్తాని ప్రతి పక్ష నేతగా ప్రగల్భాలు పలికి గంపగుత్తగా ఓట్లేయించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అన్ని వర్గాలకూ న్యాయం చేయలేక పోయారు. విలీనం అయ్యాక కార్మికులు కాదు ఉద్యోగులే అంటూ కార్మిక సంఘాలను సైతం అటకెక్కించారు. అబ్బురపరిచే డైలాగులు, అలవోకగా అబద్ధాలు చెప్పి ఆర్టీసి ఉద్యోగులను నట్టేట ముంచారు. ముందే పసిగట్టిన వారు ఫలితం పొందారు. వివరాల్లోకెళితే....

కడప (మారుతీనగర్)



ఆర్టీసీ విలీనం - నిండామోసం

- విశ్వాసం కోల్పోయిన జగన్
- ఉద్యోగులకు అన్నింటా మోసమే
- నెత్తీ నోరు కొట్టుకుంటున్న వైనం

ఎంతో ఖ్యాతిగాంచిన ఏపీఎస్ఆర్టీసీ సంస్థ. ప్రజా రవాణా సంస్థగా గిన్నిస్‌బుక్‌లో స్థానం సంపాదించుకుంది. పగలూ... రాత్రి.. తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుంచి వివిధ రకాల బస్సుల ద్వారా ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేయడంలో ప్రసిద్ధిగాంచింది. ఏదేమైనా ప్రయాణీకులే ఆర్టీసీ మనుగడకు దేవుళ్లు అనే భావన ఆ సంస్థ కార్మికుల్లో (కండక్టర్స్- డ్రైవర్స్) గతంలో మెండుగా వుండేది. పైపెచ్చు ప్రయాణీకుడు చేయెత్తిన చోట బస్సు ఆపాలని, కోరిన చోటే నిలపాలని కూడా స్పష్టంగా ఆయా బస్సులకు రాతలుగా వుండేవి. కాలగమనంలో ఆర్టీసీ కార్మికుల్లో ఒక రకమైన ఆలోచన వారి మదిని తొలిచేది. అదేంటంటే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు (పెన్షన్, తదితర బెనిఫిట్స్) అందుకోవాలనే ఆకాంక్ష బలంగా వుండేది. ఆ కాంక్షను పసిగట్టిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు జరిపిన మీ కోసం పాదయాత్రలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీకి గంపగుత్తగా ఆర్టీసీ కార్మికులు ఓట్లు వేసి గెలిపించారు. ఆ కోవలో 2020 జనవరి 1న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినట్లుగా ప్రకటించారు. సరిగ్గా ఆ రోజు నుంచే ఆర్టీసీ కార్మికుల బతుకులు మారబోతున్నాయని అమాయక కార్మికులు కలలుగన్నారు. ఇక నుంచి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, అలవెన్సులు, వస్తాయని, ఓల్డ్ పెన్షన్‌తో పాటు చిన్నదానికి, పెద్ద దానికి సస్పెండ్‌లుండవనే ఆశలపై నీళ్ళు చల్లారు. కొద్ది నెలల వరకు జగన్‌రెడ్డి నయవంచనకు గురౌతున్నామనే భావన వారిలో కానరాలేదు. రాను రాను పచ్చి మోసగాడి చేతిలో బలి పశువులం అయ్యామనే బాధ వారికి క్రమ క్రమంగా తెలియవచ్చింది. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమమే మా ధ్యేయం, మేమే ప్రభుత్వంలోకి విలీనం చేశాం అంటూ గొప్పలు చెప్పిన జగన్‌రెడ్డి ప్రభుత్వం కార్మికులకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు తూట్లు పొడుస్తోంది. విలీనం కాక ముందు అందే అత్యధిక ప్రయోజనాలకు మంగళం పలికేలా పాలన సాగిస్తున్న తీరు పట్ల ఉద్యోగుల్లో జగన్‌రెడ్డిపై వున్న విశ్వాసం పూర్తిగా మంటగలిసిందని చెప్పవచ్చు.

అంతలా ఉద్యోగుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది.

ఆర్టీసీ ప్రభుత్వంలోకి విలీనానికి ముందు స్టాఫ్ రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ స్కీమ్ (ఎస్ఆర్‌బీఎస్) స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ట్రస్ట్ (ఎస్ఆర్‌బీటీ) ద్వారా కార్మికులకు లబ్ధి చేకూరేది. ప్రస్తుతం ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేశారు.



కొంతమంది తెలివైన అధికారులు ఆర్థికంగా నష్టపోకుండా విలీనం కాకముందే (1-1-2020) వాలంటరీ రిటైర్మెంట్ (స్వచ్ఛంద విరమణ) చేసి గ్రాట్యుటీ అమౌంట్ అన్‌లిమిటెడ్ ఎంత వస్తే అంత మొత్తాన్ని అందుకున్నారు. ఆ లెక్కన ప్రభుత్వంలో రిటైర్మెంట్ అయితే ప్రస్తుతం రూ.12 నుంచి రూ.16 లక్షలు మాత్రమే అంద గలదు. దీన్ని ముందే పసిగట్టిన కడప జోన్ అధికారిగా విధులు నిర్వహించిన ఓ అధికారి విలీనం కాకముందే వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చేసి ఏకంగా ఆర్టీసీ నుంచి గ్రాడ్యుటీగా సుమారు రూ.56 లక్షలు అందుకోగలిగారు. ఇలా చాలా మంది అధికారులు తెలివిగా వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చినట్లు సమాచారం.

మెడికల్ పరంగా గట్టి దెబ్బ..

విలీనానికి ముందు ఏదేని కార్మికుడు అనారోగ్యానికి గురైతే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి పూర్తి స్థాయిలో ఆర్టీసీనే వైద్య ఖర్చులు భరించేది. కాగా ప్రస్తుతం ఆ స్థాయి వైద్యానికి తూట్లు పొడిసి ఒకే ఒక విభాగం (టీబ్) పంటి విభాగానికి మాత్రమే కాసింత సాయం అందుతోంది. మిగతా ఏ విభాగం డాక్టర్స్ సేవలందించడం లేదు. ఇందుకు గాను ప్రతినెలా ఉద్యోగుల జీతాల నుంచి రూ.250 మొదలు రూ.500 గుంజుతోంది. వైద్యసేవలకు హాస్పిటల్స్‌కు వెళ్లే ఉద్యోగులకు ముందస్తు పరీక్షలు, లాబరేటరీ ఫీజుల కింద వేలాది రూపాయలు ఖర్చుచేయాల్సిన దుస్థితి దాపురించింది.

మాయమైన మెడికల్ కార్డులు

విలీనానికి ముందు రిటైర్మెంట్ కాబడిన ఉద్యోగుల నుంచి రూ.25 వేలు కట్టించుకుని ఆర్టీసీ ద్వారా మెడికల్ కార్డులు ఇచ్చేది. విశ్రాంతి కాబడిన ఉద్యోగికి, ఆయన భార్యకు సంబంధిత ఆర్టీసీ ఏరియా హాస్పిటల్ ద్వారా ఏదేని అనారోగ్య సమస్యపై ఉచితంగా మందులు, ఇచ్చేది. మరింత అనారోగ్యానికి గురైతే ఏడాదికి సుమారు రూ.4 లక్షల మేరకు ఖర్చు భరించేది. ప్రస్తుతం ఈహెచ్‌సీ కార్డు ఇచ్చామనే వంకతో మెడికల్ కార్డులకు మంగళం పలికి వైద్యసేవలు నిలిపివేశారు.

అందజేసిన ఈహెచ్‌సీ కార్డు నాలుక గీసుకోడానికి కూడా పనికిరావడం లేదని ఆర్టీసీ ఉద్యోగులే బహిరంగంగా వాపోతున్నారు. అదే ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా వైద్యసేవలు పొందుతున్నారు. పాపం ఆర్టీసీ ఉద్యోగులకు మాత్రం ఆ సేవలు అందకుండా చేశారు.

రాయితీ ప్రయాణం కట్

ఆర్టీసీలో సేవలందించి రిటైర్మెంట్ కాబడిన విశ్రాంత ఉద్యోగులకు విలీనానికి ముందు ఆ ఉద్యోగి, ఆయన భార్యకు కూడా ఏదేని బంధువుల ఇళ్ళకు, వివాహాలకు, ఆలయాల దర్శనకు వెళ్ళేందుకు వీలుగా 50 శాతం రాయితీతో గుర్తింపు కార్డులు అందజేసేది. విలీనం నాటి నుంచి వాటినీ కట్ చేశారు.

వైఎస్ కుటుంబం ఆధిపత్యం

45 ఏళ్లగా ఎంపీ, ఎమ్మెల్యేలుగా వారే... • ఇదీ పులివెందుల నియోజకవర్గం



దివగంత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



వైఎస్ వివేకానందరెడ్డి

పులివెందుల, ఏప్రిల్ 20: నాలుగున్నర దశాబ్ధాలుగా వైఎస్ కుటుంబం ఆధపత్యం కొనసాగుతోంది. అటు అసెంబ్లీకి, ఇటు పార్లమెంట్‌కు బరిలో నిలవాలన్నా వైఎస్ కుటుంబీకులే. ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన నియోజకవర్గంగా పులివెందుల వాసికెక్కింది. పులివెందుల నియోజకవర్గం 1955లో ఏర్పడగా మొట్ట మొదటి ఎమ్మెల్యేగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పెంచికల బసిరెడ్డి ఎన్నికయ్యారు. తర్వాత 1962లో స్వతంత్ర అభ్యర్థిగా చవ్వా బాలిరెడ్డి ఎన్నికయ్యారు. తర్వాత 1967, 1972లలో పెంచికల బసిరెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1978 నుంచి వైఎస్ కుటుంబం ఆధిపత్యం చూపుతూ వస్తోంది. దీంతో పులివెందుల నియోజకవర్గం చరిత్రలో సుమారు ఐదు దశాబ్ధాలు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేది. వివరాల్లోకెళితే...

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 1978 నుంచి 2009 వరకు పులివెందులలో తిరుగులేని నేతగా ఎదిగారు. 1989 నుంచి కడప పార్లమెంట్ స్థానంలో ఆయన కుటుంబ సభ్యులే బరిలో నిలుస్తూ వచ్చారు. వైఎస్ అసెంబ్లీ నుంచి పోటీ చేస్తే ఆయన కుటుంబ సభ్యులు పార్లమెంటుకు పోటీ చేస్తూ వచ్చారు. ఇలా రెండిట్లోనూ ఆయన కుటుంబానిదే ఆధిపత్యం. 1978లో మొట్టమొదటిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ నుంచి వైఎస్ఆర్ రెడ్డి కాంగ్రెస్ తరఫున బరిలో దిగారు. ఆయనకు ప్రత్యర్థిగా జనతాపార్టీ అభ్యర్థి బి.నారాయణరెడ్డి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో వైఎస్ విజయం సాధించారు. అనంతరం 1983లో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ బరిలో నిలాచారు. టీడీపీ అభ్యర్థిగా ఎద్దుల బాలిరెడ్డి, 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్, టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ సదాశివారెడ్డి, 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ వివేకానందరెడ్డి, టీడీపీ అభ్యర్థిగా జ్యోతమ్మ బరిలో నిలిచారు. 1991లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ పురుషోత్తమరెడ్డి, టీడీపీ అభ్యర్థిగా బాలస్వామిరెడ్డి బరిలో నిలిచారు. 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ వివేకానందరెడ్డి, టీడీపీ అభ్యర్థిగా బాలస్వామిరెడ్డి బరిలో నిలిచారు. అనంతరం 1999, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా సతీష్‌కుమార్‌రెడ్డి బరిలో నిలిచారు. 2009లో వైఎస్ మృతి అనంతరం ఉప ఎన్నికల్లో 2010లో వైఎస్ విజయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2011లో వైఎస్ తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. అపుడు వచ్చిన ఉప ఎన్నికల్లో వైఎస్ సతీమణి వైఎస్ విజయలక్ష్మి బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వైఎస్ వివేకానందరెడ్డి, టీడీపీ తరఫున బీటెక్ రవి పోటీలో నిలిచారు. ఈ పోటీలో వైఎస్ విజయమ్మ విజయం సాధించారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ పార్టీ పెట్టడం, 2014, 2019లో వైసీపీ తరఫున బరిలో నిలిచారు. టీడీపీ తరఫున సతీష్‌కుమార్‌రెడ్డి బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో వైఎస్ జగన్ గెలుపొందారు. కడప పార్లమెంట్ విషయానికొస్తే 1989 నుంచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డి పలుమార్లు కడప పార్లమెంట్ బరిలో నిలిచి గెలుపొం దుతూ వచ్చారు. 2009లో వైఎస్ తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కడప ఎంపీకి పోటీ చేసి ఎన్నికయ్యారు. 2011లో జగన్ సొంత పార్టీ స్థాపించిన అనంతరం ఆయన కడప పార్లమెంట్ నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. టీడీపీ తరపున మైసూరారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా డీఎల్ రవీంద్రా రెడ్డి బరిలో నిలిచారు. అపుడు కూడా వైఎస్ జగన్ ఎంపీగా గెలు పొందారు. అనంతరం 2014, 2019లో వైఎస్ అవినాశ్‌రెడ్డి కడప పార్లమెంట్ స్థానానికి పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డి పోటీ చేశారు. ఇలా ప్రతి ఎన్నికల్లో వైఎస్ కుటుంబం ఆధిపత్యం కొనసాగిస్తూ వస్తోంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం తీరు, ప్రజావ్యతిరేకత పెల్లుబికుతున్న తరుణం, కడప పార్లమెంట్ స్థానానికి వైఎస్ కుమార్తె వైఎస్ షర్మిలరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగారు. మరోపక్క వైసీపీ అభ్యర్థిగా వైఎస్ అవినాశ్‌రెడ్డి బరిలో నిలిచారు. టీడీపీ ఉమ్మడి అభ్యర్థి భూపేష్ రెడ్డి బరిలో దిగారు. ఈ ఎన్నికల్లో వైఎస్ కుటుంబంలో ఒకరి ఓటమి అనివార్యం కాబోతోందని చెప్పాలి. వైఎస్ ఉన్నన్ని రోజులు ఓటమి ఎరుగని కుటుంబంగా రాజకీయాలను శాసిస్తూ వచ్చారు. 2011లో జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్ వివేకా నందరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమిచెందారు. 2014ఎన్నికల్లో విశాఖపట్టణం నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా వైఎస్ సతీమణి విజయమ్మ బరిలో దిగి ఓటమి చెందారు. ఇప్పటికే ఆ కుటుంబంలో రెండు ఓటములు అనివార్యమైంది. ఏదిఏమైనా పులివెందుల, కడప స్థానాలకు వైఎస్ కుటుంబ సభ్యులే ఆధిపత్యం కొనసాగిస్తున్నారని చెప్పాలి.

నిబంధనలు ఉల్లంఘనపై

డిప్యూటీ సీఎం సోదరుడిపై కేసు నమోదు

కడప క్రైం, ఏప్రిల్20: కడప నగర చిలకల బావి వద్ద చిన్నపిల్లలతో ప్రచారం చేయించి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన డిప్యూటీ సిఎం సోదరుడు ఎస్. అహ్మద్ బాషాపై కడప టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈనెల 18వ తేదీ చిలకల బావివద్ద పిల్లలకు అధికార పార్టీ జెండాలు ఇచ్చి వారితో కలసి ఆప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించాడంటూ స్థానికుడు రవి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఎస్ఎం బాషాపై కేసు నమోదు చేశారు. ఈ విషయమై టూటౌన్ సీఐ ఇబ్రహీంను వివరణ కోరగా అహ్మద్ బాషాపై కేసు నమోదందన్నారు.

నిబంధనలు కొందరికేనా?

నిన్న అలా..నేడు ఇలా..



నామినేషన్ సందర్భంగా శుక్రవారం మందీమార్బలంతో వెళ్తున్న ఎంపీ అవినాశ్‌రెడ్డి

కడప, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల నిబంధనల అందరికీ ఒకేలా వర్తించేలా ఎన్నికల కమిషన్ రూపొందించింది. అయితే కొందరు స్థానిక అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా కూడా ఇంకా వైసీపీ సేవలోనే తరిస్తున్నారు. కొందరు పోలీసులు, మరికొందరు అధికారులు అధికార పార్టీ గెలుపు కోసమే పనిచేస్తున్నారనే విమర్శలున్నాయి. కడప వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి అవినాష్‌రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఆయన మందీ మార్బలంతో నామినేషన్ కార్యక్రమానికి వెళ్లడం ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘించినట్లు స్పష్టంగా తెలస్తోంది. దండయాత్రలాగా కలెక్టరేట్‌లోకి అవినాష్ అడుగుపెట్టినా, నామినేషన్ వేసేందుకు ఎన్నికల అధికారుల వద్దకెళ్లినా పట్టించుకోలేదు. ఇక పీసీసీ చీఫ్ కాంగ్రెస్ పార్టీ తరపున శనివారం నామినేషన్ దాఖలు చేసింది. ఇపుడు మాత్రం పోలీసులకు ఎన్నికల నిబంధనలు గుర్తుకువచ్చాయి. నామినేషన్ వేసేందుకు షర్మిల, ఆమె సోదరి సునీత, పీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డిని మాత్రమే అనుమతిచ్చారు. అయితే నిన్న అవినాష్‌రెడ్డితో ఉన్నవారిని అడ్డుకోకుండా షర్మిల వచ్చే సరికి ఎన్నికల నిబంధనలు గుర్తుకువచ్చాయి. ఎన్నికలు వచ్చిన మా వాళ్లకు బుద్ధి రాలేదబ్బ అని పోలీసులే సటైర్లు వేయడం కొసమెరుపు



శనివారం షర్మిల నామినేషన్‌కు నలుగురిని మాత్రమే అనుమతించిన పోలీసులు

నా సేవను పొందండి... : రోశన్న



ఎన్నికల ప్రచారంలో భాగంగా టీ అందిస్తున్న బొజ్జ రోశన్న

పోరుమామిళ్ల, ఏప్రిల్ 20: ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని.. నా సేవలు పొందండని బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న అభ్యర్థించారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ సమీప ప్రాంతాల్లో, శ్రీనివాస నగర్, చిన్నఎరసాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ అరాచక పాలనను సాగనంపాలని పిలుపునిచ్చారు. కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ బీజేపీ తరఫున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కార్యకర్తలు, నేతలను ఉత్తేజపరుస్తూ టీలు అందిస్తూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదీ మన సంప్రదాయం

కుంకుమ బొట్టు పెట్టి...



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు

ఖాజీపేట, ఏప్రిల్ 20: హిందూ సంప్రదాయం ప్రకారం ఇంటికి వచ్చి వెళ్లే మహిళలకు కుంకుమ బొట్టు పెట్టడం, కార్యక్రమాలకు ఆహ్వానించేందుకు వచ్చిన సమయంలో మహిళలకు బొట్టు పెట్టడం ఆనవాయితీ. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి మేజర్ పంచాయతీలోని బీసీ కాలనీ, బలిజవీధిలో ప్రచారం జోరుగా చేశారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలువడం తథ్యమని, అరాచక పాలనను చూడలేక ప్రజలు విసుగు చెంది ఉన్నారని, వారి ఓటుతో బుద్ధి చెప్పాలని మహిళలకు బొట్టు పెట్టి మరీ అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అజయ్‌కుమార్, ఎస్సీ మండల అధ్యక్షులు ఉదయ్, ప్రధాన కార్యదర్శి నరహరి, ముస్లిం నాయకులు జలీల్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయమైన అన్నక్యాంటిన్

పేదల అన్నంపై పగబట్టిన జగన్

- రూ. 5 లకే అన్నాక్యాంటిన్లలో భోజనం
- కక్ష పూరితంగా మూసివేత



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20: ఆకలి అన్న వారికి కడుపార అన్నంపెట్టడం మానవ ధర్మం. అలాంటి అన్నం అతి తక్కువ ధరతో రూ.5లకే పేదలకు అందించే అన్నా క్యాంటిన్లపై కక్షగట్టి వైసీపీ ప్రభుత్వం మూయించింది. పేదల ఆకలిపై జగన్ పగబట్టి మరీ వాటని నామరూపాల్లేకుండా చేశాడు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి పట్టణంలో ఏర్పాటు చేసిన అన్నాక్యాంటిన్లకు పేద మధ్యతరగతి కార్మికుల నుంచి విశేష ఆదరణ లభించింది. వైసీపీ ప్రభుత్వం రాగానే అన్నా క్యాంటిన్లు మూయించి రాజన్న క్యాంటిన్లు ఏర్పాటు చేస్తామన్నారు. కానీ వాటిని సచివాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలుగా వినియోగించుకుంటున్నారు. ప్రొద్దుటూరు టీబీ రోడ్డులో అన్నా క్యాంటిన్‌ను మూయించి 3 వవార్డు సచివాలయంగా మార్చారు. టీడీపీ ప్రభుత్వం మళ్ళీరాగానే అన్నా క్యాంటిన్లు మళ్ళీ పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు అవుతాయని జనం ఆశిస్తున్నారు.

ఇదీ సంగతి....

కోడ్ అమలులో ఉన్నా జగన్ స్టిక్కర్లు అలాగే...



బద్వేలు ప్రభుత్వాస్పత్రిలో సీఎం జగన్ స్టిక్కర్స్



ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఉన్న శిలాఫలకం

బద్వేలుటౌన్, ఏప్రిల్ 20: సుమారు నలభై రోజులు కిందటే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో జిల్లా ఎన్నికల అధికారులు ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ప్రతిమలు, విగ్రహాలకు ముసులు తొడిగారు. అయితే స్థానిక ప్రభుత్వాస్పత్రిలో మాత్రం ముఖ్యమంత్రికి సంబంధించిన స్టిక్కర్లు, శిలాఫలకాలను అలాగే వదిలేశారు. ఇక్కడికి వచ్చిన వారికి ప్రభుత్వఆస్పత్రుల్లో కోడ్ వర్తించదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. శనివారం ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన డీసీహెచ్ఓ హిమదేవి డాక్టర్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టిక్కర్లను, శిలాఫలకాలను ఎందుకు ఉంచారని ప్రశ్నించారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు.....

షర్మిలారెడ్డి రాకతో కాంగ్రెస్ కార్యాలయం కళకళ



కాంగ్రెస్ కార్యాలయంలో జనాల కిటకిట

కడప(కలెక్టరేట్) ఏప్రిల్ 20: 14 ఏళ్ల వనవాసం తరువాత పట్టాభిషేకం అన్నట్లుగా 2009 వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జనాలతో కిటకిటలాడింది. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆయన మరణంతో బోసి పోయింది. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ పాత్రపై గుర్రుగా ఉన్న ప్రజలకు వైసీపీ ఏర్పాటుతో కాంగ్రెస్ పూర్తిగా తుడుచుకు పెట్టుకు పోయి తల్లి కాంగ్రెస్ పార్టీని వీడి పిల్ల కాంగ్రెస్ అయిన వైసీపీ గూటికి చేరారు. 14ఏళ్ల తరువాత వైఎస్ రాజశేఖర్ బిడ్డ వైఎస్ షర్మిల రెడ్డి పీసీసీ అధ్యక్షురాలిగా పగ్గాలు చేతబట్టి శుక్రవారం కడప పార్లమెంట్‌కు ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు. ఆమెను చూసేందుకు, కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానం, మమకారంతో ప్రజలు పెద్దఎత్తున జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకోవడంతో వాతావరణం కళతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం ఖాయమనే భావన ప్రజల్లో వ్యక్తమౌతోంది.



దొరకునా ఇటువంటి సేవ..

- హనుమంత వాహనంపై కోదండరాముడి విహారం
- వైభవంగా ఒంటిమిట్ట రామయ్య బ్రహ్మోత్సవాలు
- శ్రీవారి లడ్డూ, ముత్యాల తలంబ్రాలు సిద్ధం

భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన హనుమంతుడు.. రాముడు భక్తాగ్రణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు ప్రాచీన వాఙ్మయం ద్వారా తెలుస్తోంది. దాసభక్తికి ప్రతీకగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతున్నారు. వాహనం పొడవునా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



హనుమంత వాహనంపై విరాజిల్లుతున్న సీతారాములు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 20 : ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవరోజు శనివారం రాత్రి విశేషమైన హనుమంత వాహన సేవ వైభవంగా నిర్వహించారు. సీతారామలక్ష్మణులు ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ వాహన సేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్గీత

నవనీత కృష్ణాలంకారంలో..

శనివారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం కృష్ణుడు వెన్నదొంగ.. రేపల్లిలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే కాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ఊంజల్ సేవ

శనివారం సాయంత్రం రామాలయంలోని మండపంలో శాస్త్రోక్తంగా ఊంజల్ సేవను నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఉయ్యాలలో ముందుగా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఉయ్యాలలో ఉంచి వైష్ణవ సంప్రదాయంలో వేదమంత్రాల మధ్య ఊంజల్ సేవను నిర్వహించారు.

శ్రీవారి లడ్డూ, ముత్యాల తలంబ్రాలు సిద్ధం

సీతారాముల కల్యాణానికి వచ్చే భక్తులకు అందించేందు కు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం, ముత్యాల తలంబ్రాలు టీటీడీ అధికారులు సిద్ధం చేశారు. దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు లడ్డూలు (రెండు), కంకణాలు (రెండు), తలంబ్రాలు (ముత్యం)తో పాటు పవిత్రమైన అక్షింతలను ఒక ప్యాక్‌లో వేసి సీతారాముల కల్యాణం లో పాల్గొనే భక్తులకు పంపిణీ చేయడానికి ప్రసాదం కిట్‌లను సిద్ధం చేశారు. డిప్యూటీ ఈవో ప్రశాంతి ఆధ్వర్యంలో తలంబ్రాలను, లడ్డూలను ప్యాకింగ్ చేపట్టారు.

క్లాత్ మర్చెంట్లందరూ టీడీపీని గెలిపించండి

- టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళి



టీడీపీ నేతలను సత్కరిస్తున్న చెన్నంశెట్టి మురళి

కడప(ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 20: కడప నగర పరిధిలో క్లాత్‌మర్చెంట్లందరూ టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళి పిలుపిచ్చారు.శనివారం కడప నగరం శ్రీరాములు బజార్‌లో వనిత మ్యాచింగ్ సెంటర్ వనితా మధుసూదన్‌రావు, హరిత దంపతులు, బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి, రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి క్లాత్ షోరూమ్‌లకు వెళ్లి టీడీపీ ప్రచారం నిర్వహించారు. చెన్నశెట్టి మురళి వారిని సత్కరించారు.

శ్రీచైతన్య చిన్నారులకు కాన్వొకేషన్ పట్టాలు



విద్యార్థులతో ప్రిన్సిపాల్ నాగభూషణం

కడప (మారుతీనగర్) ఏప్రిల్ 20: కడప నగరం చిన్నచౌక్‌లో గల శ్రీ చైతన్య పాఠశాలలో 5వ తరగతి పూర్తిచేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించి కాన్వొకేషన్ పట్టాలు బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగభూషణం మాట్లాడుతూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. డిగ్రీలు పొందిన చిన్నారులను పాఠశాల ఏజీఎం అభినందించారు. పాఠశాల డీన్ అశోక్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుభాషిణి పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి.. తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న దృశ్యం

పులివెందుల రూరల్, ఏప్రిల్ 20: పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... లింగాల మండలం ఇప్పట్లకు చెందిన రఘునాథరెడ్డి, అతని తమ్ముడు రాజశేఖర్‌రెడ్డిలకు మధ్య గత కొంతకాలంలో పొలం విషయంలో తగాదాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో శనివారం పట్టణానికి వచ్చిన రఘునాథరెడ్డి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో నిల్చుని ఉండగా రాజశేఖర్‌రెడ్డి కత్తితో దాడి చేశాడు. దీంతో రఘునాథరెడ్డికి మెడ, చేతికి తీవ్రగాయాలయ్యాయన్నారు. పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కడపకు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గెలిపించండి.. అభివృద్ధి చేస్తాం: పుత్తా చైతన్య



మాట్లాడుతున్న పుత్తా చైతన్యరెడ్డి

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 20: కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పుత్తా నరసింహారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని యువనాయకుడు పుత్తా చైతన్యరెడ్డి కోరారు. శనివారం మండలంలోని అనిమెల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి: టీడీపీని గెలిపిస్తే సేవ చేస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి భార్య సరళమ్మ, కుమార్తె దివ్యశ్రీ, కోడలు శ్రీచైతన్య, చెల్లెలు యశోదమ్మ, శ్రీలక్ష్మి, హరిత కోరారు. శనివారం మండలంలోని నందిమండలం పంచాయతీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

వల్లూరు: సంక్షేమానికి కేరాఫ్ తెలుగుదేశం పార్టీ అని కమలాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి సోదరుడి కుమారుడు పుత్తా సాయినరసింహారెడ్డి అన్నారు. శనివారం దిగువపల్లెలో ప్రచారం నిర్వహించారు.

చెన్నూరు: చెన్నూరులో శనివారం టీడీపీ మండల కన్వీనర్ కె. విజయభాస్కర్‌రెడ్డి ఇంటింటా తిరుగుతూ చంద్రబాబు మ్యానిఫెస్టోను వివరించారు.



ఎన్నికల ప్రచారంలో బీటెక్ రవి సోదరుడు జయభరత్‌రెడ్డి

సింహాద్రిపురం: పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సోదరుడు జయభరత్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి శనివారం బలపనూరు, బి.కొత్తపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

వేంపల్లె: టీడీపీని గెలిపించాలని మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. అలవలపాటు గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

‘టీడీపీ అభ్యర్థి గెలుపుకోసం కృషిచేయండి’



మాట్లాడుతున్న రామగోపాల్‌రెడ్డి, రవీంద్ర

కడప, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డికి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవీంద్రనాథ్ తెలిపారు. శనివారం వీరశివారెడ్డి, టీడీపీ నేత ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలను వారు వీరశివారెడ్డి ఇంట్లో కలిశారు. టీడీపీలోనే కొనసాగండి.. మీకు మంచి భవిష్యత్తు ఉందని వీరశివారెడ్డిని కోరారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి పార్టీలో సముచితస్థానం ఇస్తే తాను పార్టీకి కృషిచేస్తానని వీరశివ హామీ ఇచ్చారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి, ఆయన కొడుకు కొండారెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, బద్వేల్ టీడీపీ నేత రితీష్‌కుమార్‌రెడ్డితో సమీక్ష నిర్వహించాలని సూచించారు.

ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిగాంచిన నేత బాబు

- ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు





కడప: కేక్ కట్ చేస్తున్న లక్ష్మీరెడ్డి, అమీర్‌బాబు... సీకేదిన్నె: కేక్ కట్ చేస్తున్న యశ్వంత్‌రెడ్డి.. పులివెందుల: కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 20: ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతిగాంచిన నేత చంద్రబాబు నాయుడని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అమీర్ బాబు, లక్ష్మీరెడ్డి కొనియాడారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాల ఎదురుగా గల లక్ష్మీరెడ్డి కార్యాలయంలో కేక్ కట్ చేసి చంద్రన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ వైపు నడిపించిన రాజకీయ దిగ్గజం చంద్రన్న అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మన్‌మోహన్‌రెడ్డి, నాయకులు జి. రఘునాథరెడ్డి, రెడ్డిచర్ల జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ జాకీర్, ఇలయాస్ ఇమ్రాన్, బి.రాజా, నారాయణయాదవ్, రవిశంకర్, వీరభద్రయ్య, మహిళానాయకురాలు చిప్పగిరి మీనాక్షి, విజయలక్ష్మి, స్వర్ణలత, రామలక్షుమ్మ, నిర్మల, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల కోసం తపించే నేత చంద్రబాబు

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 20: అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిత్యం ప్రజల కోసం పరితపించే మనసున్న నాయకుడు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి కొనియాడారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చం ద్రబా బు నాయుడి జన్మదినం సందర్భంగా కడప నగరం చిన్నచౌక్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వైసీపీ సాగిస్తున్న అరాచక ప్రభుత్వానికి చరమగీతం పా డకపోతే ప్రజలు మరింత కష్టాల పాలుకావాల్సి వస్తుందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవీరెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, శివకొండారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన

సీకేదిన్నె, ఏప్రిల్ 20: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుతోనే సుపరిపాలన సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అల్లుడు యశ్వంత్‌రెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం కమ్మవారిపల్లె పంచాయతీలో శనివారం బాబు షూ రిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్-6 పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీ మాజీ సర్పంచ్ లింగారెడ్డితో పాటు పలు కుటుంబాలవారు టీడీపీలో చేరారు. మహిళలకు అమలుపరిచే ఉచిత బస్సు సౌకర్యంతో పాటు వివిధ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు క్రిష్ణకిశోర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, బారాహుస్సేన్, బాలిరెడ్డి, నాగేంద్ర, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో...

పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలు చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈకార్యక్రమంలో తూగుట్ల రాఘవరెడ్డి, సీనియర్ నాయకుడు విశ్వనాథరెడ్డి, వీరభద్రారెడ్డి, బాబురెడ్డి, జాఫర్, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తనయ నివాళి



వైఎస్ సమాధిపై నామినేషన్ పత్రాలు ఉంచి ఆశీర్వాదం తీసుకుంటున్న వైఎస్ షర్మిల

వేంపల్లె, ఏప్రిల్ 20: మండలంలోని ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్‌లో తండ్రి సమాధి వద్ద తనయ వైఎస్ షర్మిలరెడ్డి నివాళులు అర్పించారు. కడప పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న షర్మిలరెడ్డి నామినేషన్ పత్రాలను తండ్రి సమాధి వద్ద ఉంచి ఆశీర్వాదం పొందారు. నామినేషన్ వేసేందుకు బయలుదేరే ముందు శనివారం ఉదయం ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్‌ను వైఎస్ షర్మిలరెడ్డి, భర్త అనిల్‌కుమార్, వివేకా కుమార్తె వైఎస్ సునీత, పీసీసీ మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డిలతో కలిసి నివాళులు అర్పించి ప్రార్థనలు చేశారు. అనంతరం నామినేషన్ వేసేందుకు కడపకు బయలుదేరి వెళ్లారు.

వివేకాను ప్రజలు మరువలేరు

తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం ఘాట్ ఆవరణంలో వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడారు. వైఎస్ వివేకానందరెడ్డిని ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు.

రాజంపేట ఎన్నికల పరిశీలకుడిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్



కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 20: రాజంపేట ఎన్నికల పరిశీలకుడిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుధా దుర్గాప్రసాద్‌ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అధిష్ఠానం నిర్ణయం మేరకు విధులు నిర్వర్తిస్తానని, టీడీపీ బలోపేతానికి కృషి చేస్తా మన్నారు. రాజంపేట నియోజకవర్గంలో సుబ్రమణ్యం భారీ మెజార్టీతో గెలిచేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎస్ఈ

పులివెందుల టౌన్, ఏప్రిల్ 20: విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమణ అన్నారు. శనివారం పట్టణంలోని జేఎన్టీయూ కళాశాల సమావేశ మందిరంలో పులివెందుల డివిజన్ పరిధిలోని వేంపల్లె, చక్రాయపేట, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

అక్రమంగా ఇసుక తరలింపు- టిప్పర్ స్వాధీనం

పెండ్లిమర్రి, ఏప్రిల్ 20: మండలంలోని పాపాఘ్ని నదిలో బుడ్డాయపల్లె వద్ద నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న టిప్పర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎక్కడైన ఇసుక, గ్రావెల్, మట్టి తవ్వకాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం అందించాలని కడప రూరల్ సర్కిల ఇన్‌స్పెక్టర్ నాగరాజు పేర్కొన్నారు. మండల పరిధిలో ఎక్కడైన అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

చంద్రబాబు పాలనలోనే ప్రజలకు భరోసా

- ఇంటింటి ప్రచారంలో తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవీరెడ్డి



37వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాధవీరెడ్డి

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 20: టీడీపీ అధినేత నారా చంద్రబాబు పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు పూర్తి భరోసా, రక్షణ లభించగలదని తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే కడప నగరాన్ని వైసీపీ నాయకులు కుక్కలు చింపిన విస్తరిగా చేశారని నిప్పులు చెరిగారు. వైసీపీ అరాచక 5 సంవత్సరాల పాలనలో సామాన్య, పేదల బ్రతుకులు దయనీయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మేరకు పాలంపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్థానిక 37వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుమారు 50 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు ఎంతో విలువైనవని మరో సారి మోసపోకుండా ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, నాయకులు గౌస్‌బాష, కాభీబ్ బాషా, సిద్ధిక్ బాష, అల్లాబకాష్, ఈశ్వర్, జీసస్, బాషబాయ్, ఇబ్రహీం, సుబ్బారెడ్డి, యువరాజ్, వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

35వ డివిజన్ నకాష్‌లో ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాధవీరెడ్డి

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 20: రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా టీడీపీ కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి శనివారం స్థానిక 35వ డివిజన్ నకాష్‌లో సుడిగాలి ఎన్నికల ప్రచారం గావించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమైయ్యారు. కడప నగరాన్ని సింగపూర్ సిటీగా చేస్తామన్న వైసీపీ నాయకుల గాలి మాటలు నమ్మి ప్రజలు ఏకపక్షంగా రెండు పర్యాయాలు అంజాద్‌బాషను గెలిపించినా సింగపూర్ సిటీ కాదు కదా కనీసం పుంగనూర్ సిటీగా కూడా కడపను చేయలేకపోయారని ధ్వజమెత్తారు. ఏ చిన్న పాటి వర్షం పడినా కడప నగరం నీటి కుంటను తలపించేలా చేశారన్నారు. ఇప్పటికే నగరంలో తాగునీటి సమస్య తీవ్రతరమౌతున్నా ప్రజల దాహార్తిని తీర్చాలనే ధ్యాసే లేకుండా పోయిందన్నారు. నగర ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో పాటుగా చంద్రన్నను రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కావున ప్రజలు టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు మన్సూర్, జావీద్, మియాజాన్, అఫ్సర్‌ఖాన్, సుబ్బరాయుడు, జిలానీ, షఫీ, మహబూబ్ బాషా, ఫరూక్, ఇస్మాయిల్, మస్తాన్, గోపి, ఆస్మా, ఫాతిమా, రుబీన, హైమావతి, పార్వతి, అఖిల పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం





వరద సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన ఆదినారాయణ యాదవ్ తదితర కుటుంబాలు, రామేశ్వరం దేవాలయం వద్ద ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి కుమార్తెలు అనురాధ, అరుణ, కోడలు మీనా, భూపేశ్ సతీమణి జ్యోతి తదితరులు, పెన్నానగర్ ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 20 : ఎమ్మెల్యే రాచమల్లు ఆధిపత్యం విధానంతో ఇమడలేక క్యాడర్ నాయకత్వం వైసీపీని వీడుతున్నారు. ప్రొద్దుటూరులో వైసీపీలో వున్న క్యాడర్ నాయకత్వం టీడీపీకి వలసబాట పట్టారు. శనివారం గోపవరం పంచాయతీలో వైసీపీ నాయకుడు ఆది నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నంద్యాల కొండారెడ్డి, కొత్తపల్లెసర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, మాజీ ఎంపీటీసీ పొట్టులక్ష్మిరెడ్డి, కామిశెట్టి బాబు. కౌన్సిలర్ వంగ నూరు మురళీధర్‌రెడ్డి, చల్లారాజగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

మహిళలను వంచించిన వైసీపీని ఓడించండి

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 20 : రాష్ట్రంలో మద్యం నిషేధాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తామని చెప్పి మహిళలను వంచించిన వైసీపీని ఓడించాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కుమార్తెలు అను రాధ అరుణమ్మ, కోడలు మీనా, భూపేశ్ సతీమణి జ్యోతి పిలుపునిచ్చారు. శనివారం 28 వవార్డు రామేశ్వరం దేవళాల వద్ద కూటమి అభ్యర్థులు వరదరాజులరెడ్డి భూపేశ్‌రెడ్డిలను ఎమ్మెల్యే ఎంపీలుగా గెలిపించాలని సైకిల్ గుర్తుకు ఓటేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్‌కు బుద్ధిచెప్పాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబును సీఎంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగా శివకల్యాణి, టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు బోగాల లక్ష్మీనారాయ ణమ్మ, బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌రెడ్డి, పట్టణ కో కన్వీనర్ గౌరీ శంకర్ రవి వెంకట సుబ్బయ్య చలపతిరావు రమణ పాల్గొన్నారు.

రాజుపాలెంలో 'వరద' ఇంటింటి ప్రచారం

రాజుపాళెం, ఏప్రిల్ 20 : ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి శనివారం సాయంత్రం ఉప్పలపాడు, వాసుదేవపురం, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో తనకు, ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు



రాజుపాలెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వరద

వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తోట మహేశ్వరరెడ్డి, భూతూరు వెంకటరామిరెడ్డి, తాటి శ్రీనివాసులు యాదవ్, కూళూరు శ్రీనివాసులరెడ్డి, చంద్రారెడ్డి, పరమేశ్వరరెడ్డి, జయరామిరెడ్డి, ఖాదర్‌బాషా, మధుసూదన్‌రెడ్డి,నారాయణరెడ్డి, హరినాథరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 20 : పంచాయతీల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యమని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పేర్కొన్నారు. శనివారం పెన్నానగర్ లోని 16,17,18 వార్డులలో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా వరదరాజులరెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, వైఎస్ మహ్మద్ గౌస్, నల్లబోతుల నాగరాజు, బద్వేలు వాసు, షామీర్ ఆరీఫ్, సుబ్బరాయుడు, షరీఫ్, పల్లేటి, రాముడు, నిజాం, సంజీవ రాముడు, వీరయ్య, బాషా పాల్గొన్నారు.

పెద్దాయన వరదను గెలిపించండి

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 20 : ప్రొద్దుటూరు ప్రజల పెద్దాయన నంద్యాల వరదరాజులరెడ్డి ప్రజలను కాపాడుతాడని ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించాలని గోపవరం మాజీ ఎంపీటీసీ సభ్యుడు పొట్టు లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు. శనివారం గోపవరం పంచాయతీలోని మల్లెలమ్మ గుడి ఏరియాలో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కడప ఎంపీగా భూపేశ్‌రెడ్డిని ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా వరదరాజులరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరదరాజులరెడ్డి సోదరులు నంద్యాల హనుమంతరెడ్డి, భార్గవ రెడ్డిప్రసాద్‌రెడ్డి, ఆవుల రాజేశ్వరరెడ్డి ,జీసీ పుల్లయ్య అశోక్‌రెడ్డి పిట్లారాజేష్, దస్తగిరి , ఎన్‌వీ రమణ, గురు శశిధర్‌రెడ్డి బట్టిగురివిరెడ్డి, ద్వారకనాథరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 20 : వైసీపీ ప్రభుత్వంలో వ్యాపార వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కుమార్తెలు అనురాధ,అరుణమ్మ, కోడలు మీనా, భూపేష్‌రెడ్డి సతీమణి జ్యోతి తెలిపారు. శనివారం 20 వవార్డులోని రాజబాట బట్టల దుకాణాల వద్ద టీడీపీ ఎన్ని కల ప్రచారం నిర్వహించింది. కార్యక్రమంలో ఆసం రఘురామిరెడ్డి , ఆసం సురేష్‌కుమార్‌రెడ్డి, శృతి ,లక్ష్మీ సరస్వతి, రాజీ ప్రతాప్‌రెడ్డి బోగాల లక్ష్మీనారాయణమ్మ, కేశవరెడ్డి, సురేష్,గురప్ప,రామసుబ్బారెడ్డి, చలపతి,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 20 : 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల ప్రతిపక్షనేతగా చంద్రబాబు రాజకీయ అనుభవం రాష్ట్రానికి అవసరమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం టీడీపీ క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాభారీ కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. టీడీపీ నాయకుడు నంద్యాల కొండారెడ్డి, బచ్చల పుల్లయ్య, ఆసం రఘురా మిరెడ్డి ,ఘంటశాల వెంకటేశ్వర్లు, వంగల నారాయణరెడ్డి రసూల్ గౌస్,పల్లా శంకర్, కట్టమీది మోహన్‌రెడ్డి చౌడం సుబ్బయ్య, గోమేధికం సుదర్శన్, లక్ష్మీ, జనసేన ప్రతినిధి సుంకర మురళి పాల్గొన్నారు.

మతసామరస్యం కాపాడటమే టీడీపీ విధానం

ముస్లింల ఆత్మీయ సదస్సులో..వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు,ఏప్రిల్ 20: లౌకిక వాదాన్ని మతసామరస్యాన్ని కాపాడటమే టీడీపీ విధానమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం పీఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని ఫంక్షన్ హాలులో ముస్లింల ఆత్మీయ సదస్సు మున్సిపల్ మాజీ ఇన్‌చార్జ్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా వరదరాజులరెడ్డి మాట్లాడుతూ వైసీపీ గత ఐదేళ్ళుగా అన్ని వర్గాలతో పాటు ముస్లిం వర్గాలను దగా చేసిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి నిధులు కేటాయించకుండా ఆ నిధులను నవరత్నాలకు మళ్ళించా డన్నారు.మున్సిపల్ మాజీ ఇన్‌చార్జ్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడంకాదని మైనారిటీ శాఖకు నిధులు లేకుండా కేవలం ఉత్సవ విగ్రహంగా మార్చి ముస్లింల గౌరవాన్ని మంటగలిపారన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులైన వరదరాజులరెడ్డిని , భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల కొండారెడ్డి, దేవగుడి వేణేగోపాల్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షుడు బేపారి జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు మునీర్, వైఎస్ మహ్మద్‌గౌస్, మాజీ కౌన్సిలర్ టప్పాబాషా ఎస్ఎండీ గౌస్, డాక్టర్ గౌస్, చెన్నూరు నిజాం, ఖలీల్, జమాతే ఇస్లాం హింద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రైస్తవులను అన్నివిధాలా టీడీపీ ప్రభుత్వం ఆదుకుంటుంది

క్రైస్తవుల ఆత్మీయ సభలో వరదరాజులరెడ్డి, భూపేశ్‌రెడ్డి



ప్రొద్దుటూరు , ఏప్రిల్ 20 : క్రైస్తవులను అన్నివిధాలా టీడీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్య ర్థులు నంద్యాల వరదరాజులెడ్డి ,చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం స్థానిక చౌటపల్లె పంచాయతీలోని తిమ్మయ్యకళ్యాణ మండపంలో క్రైస్తవ సోదరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నంద్యాల వరదరాజులరెడ్డిని ,కడప ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల బ్రోచర్లును వారు ఆవిష్కరిం చారు.కార్య క్రమంలో నంద్యాల కొండారెడ్డి, వెల్లాల భాస్కర్,వంగ నూరు మురళీధర్‌రెడ్డి, తలారి పుల్లయ్య, బోనం గురివిరెడ్డి, తలారి మత్తేసు, తలారి రమేష్ , మోషే, డేవిడ్,శ్రీధర్, బాలయ్యకన్నయ్య, మెట్టుపల్లె రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

తాతయ్య కోసం...



ప్రచారంలో పాల్గొన్న వసంత, చమేలి, కోమల్

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 20 : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డిని గెలిపిం చాలని ఆయన మను మ రాళ్ల నంద్యాల వసంత,చమేలి,మెట్టుపల్లి కోమల్ ప్రచారం నిర్వహించారు. శనివారం పట్టణంలోని రామేశ్వరంలో పలువీధుల్లో ప్రచారం నిర్వహించారు.





మల్లెలమ్మ గుడి ఏరియాలో ప్రచారంలో పాల్గొన్న వరద సోదరులు, రాజబాట వీధి ప్రచారంలో పాల్గొన్న వరదకుమార్తెలు, భూపేష్ సతీమణి, చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుతున్న వరద, కొండారెడ్డి

నర్సాపురంలో విజయజ్యోతి ఇంటింటి ప్రచారం

కాశినాయన ఏప్రిల్ 20: నర్సాపురంలో బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్డీ విజయజ్యోతి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రా లను అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మకాలనీలో ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్

మైదుకూరు, ఏప్రిల్ 20 : పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీలో శనివారం టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ ఎన్నికల్లో తనను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని వివరాలని తెలియచేస్తూ ప్రచారం చేపట్టారు.

డీఎల్ సమక్షంలో టీడీపీలో చేరిక

ఖాజీపేట, ఏప్రిల్ 20: మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి, మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టాసుధాకర్‌యాదవ్ సమక్షం లో మైనార్టీ నాయకులు సంఘం బీడీ చెన్నూరు మాబాష, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ జెండాల మహబూబ్ షరీఫ్ అనుచర వర్గం టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రెడ్డి, షమీ, జెండాల మాబాష, జానకీరాం, ఆదినారాయణరె డ్డి, ఫరూక్, కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

ఖాజీపేట, ఏప్రిల్ 20: ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి మైదుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తాన ని టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ శనివారం ఏటూ రు, కొత్తయేటూరు, హరిజనవాడ గ్రామాల్లో ఇంటింటి ప్ర చారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకుడు లక్ష్మీరెడ్డి, బొగ్గుల చంద్ర ఓబుళరెడ్డి, వీరయ్య, సుబ్బయ్య, నాగశివారెడ్డి, జలీల్, హర్షద్ పాల్గొన్నారు.

4వ వార్డులో ఇంటింటి ప్రచారం

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 20: ఎన్డీయే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి సతీమణి సి.అరుణ శనివారం సాయంత్రం ఎర్రగుంట్లనగరపంచాయతీలోని 4,5వ వార్డులో ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ కరపత్రాలను పంపిణీ చేశారు .

ఎన్డీయేతోనే రాష్ట్రం అభివృద్ధి



ప్రచారం చేస్తున్న ఎన్డీయే కూటమి నేతలు

జమ్మలమడుగు, ఏప్రిల్ 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్డీయేతో నే బాగా అభివృద్ధి చెందుతుందని, కూటమి నేతలు దేవగు డి రాజేష్‌రెడ్డి, జనసేన నేత నాగార్జున, సీనియర్ నాయకు డు గోనజయసింహారెడ్డి అన్నారు. శనివారం ఉదయం జ మ్మలమడుగు పట్టణంలోని బీసీ కాలనీలో వారు ఇంటింటి ప్రచారం చేశారు. భూపేశ్‌రెడ్డి ఎంపీ సైకిల్‌గుర్తుకు, చది పిరాళ్ల ఆదినారాయణరెడ్డి ఎమ్మెల్యే కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.కార్యక్రమంలోనాయకులు రఫీ, సంతోష్, శంకర్, నాయక్, ధనుంజయ, రాజు, బికారి పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించండి

కొండాపురం, ఏప్రిల్ 20 : ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరఫున జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదినారాయణ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థిగా భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని మండల బీజేపీ ఇన్‌చార్జి దేవగుడి శివనారాయణరెడ్డి కోరారు.మండలంలోని చౌటిపల్లె గ్రామంలోఎమ్మెల్యే అభ్యర్థికి కమలం గుర్తుపైన,ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉపసర్పంచ్ వెల్లాల రఘునాథ రెడ్డి,వెల్లాల రామలింగేశ్వర రెడ్డి బ్రదర్స్ ,గండ్లూరు నాగే శ్వరరెడ్డి, నరసింహారెడ్డి, గోరిశెట్టిబాబు, ఎయిర్‌టెల్ ప్రతాప్ రెడ్డి,శంకర్‌రెడ్డి, రామమునిరెడ్డి,నరసింహా పాల్గొన్నారు.

పుట్టాను ఆదరించండి

బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్ 20: మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ని ఎమ్మెల్యేగా ఆదరించాలని మండల సమన్వయకర్త పుట్టా ఆనంద్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలం లోని నందిపల్లె, గొల్లపల్లె, ఆరోగ్యనగర్, నాగిశెట్టిపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నుపల్లె సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, కేవీ సుబ్బా రెడ్డి, పొడపాటి వెంకటేష్‌నాయుడు,పొడపాటి వెంకటరమణ, లక్ష్మీనాయుడు, భీమానాయుడు, సురేష్‌నాయుడు, కానా మల్లికార్జునరెడ్డి, సాంబయ్య, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

జమ్మలమడుగు, ఏప్రిల్ 20: చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నా రాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథరెడ్డి, ఆ పార్టీ నాయకులు, అభిమాను లు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.

కొండాపురం..: మండలంలోని చౌటిపల్లె గ్రామంలో టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను స్థానిక టీడీపీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు శివనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రామలింగేశ్వర రెడ్డి,యాటగిరి చిన్ననరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరు..: మండల పరిధి శెట్టివారిపల్లె గ్రామంలో శని వారం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఎన్డీయే కూటమి నాయకులు ఘనంగా జరుపుకున్నారు.బీజేపీ నాయకులు చది పిరాళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతాశివరామిరెడ్డి, లక్ష్మీనారాయణ, శేఖర్‌నాయుడు, కేశవరె



జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, టీడీపీ నేతలు

డ్డి, జగదీశ్వరరెడ్డి,పురుషోత్తం,రామకృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి ,బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాజీపేట..: మండల పరిధిలోని ఏటూరు గ్రామంలో మైదు కూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ కేక్ కట్ చేయ గా ఖాజీపేట మెయిన్‌బజార్‌లో టీడీపీ రాష్ట్ర మాజీ మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సిద్దారం కదిరుల్లా ఆధ్వర్యంలో మం డల ఇన్‌చార్జి పుట్టా వెంకటస్వామియాదవ్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు లక్ష్మీరెడ్డి, జాఫర్, రమే ష్, హర్షద్, వీరయ్య, రమేష్‌నాయుడు, నాగశివారెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి : రితీశ్‌రెడ్డి, రోశన్న



కార్యకర్తల సమావేశంలో రితీశ్‌రెడ్డి, రోశన్న

అట్లూరు, ఏప్రిల్ 20: అట్లూరు మండలంలో కొండూరు గ్రామంలో శనివారం యువ నాయకుడు రితీష్ కుమార్‌రెడ్డి, బద్వేల్ బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్న కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ప్రతి కార్యకర్త కమలం గుర్తు గెలుపునకు సైనికుడిలా పనిచేయాలని రితీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటరీ అధ్యక్షుడు బొమ్మన సుబ్బరాయుడు, సుధారాణి, బి. నందగోపాల్‌రెడ్డి, ఎం. సూర్యనారా యణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రెడ్డయ్య, రామచం ద్రారెడ్డి, లక్ష్మీదేవి, నాయకులు అమర్‌నాథరెడ్డి, జయకృష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, పెద్ద రామసుబ్బారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, సూర గంగిరెడ్డి, వరికుంట్ల సర్పంచ్ రమణయ్య, ఎల్ నారాయణరెడ్డి, రాజశేఖర్, కొల్లు సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఎర్రపరెడ్డి, మన్యం రామసుబ్బారెడ్డి,సుదర్శన్‌రావు, శివయ్యస్వామి టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోశన్న విజయం కోసం విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న అరుణమ్మ

బద్వేలుటౌన్, ఏప్రిల్ 20: బద్వేలు నియోజ కవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం కుటుం బసభ్యు లు విస్తృత ప్రచారం చేస్తున్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భర్త బొజ్జ రోశన్న గెలుపుకోసం భార్య అరుణమ్మ బద్వేలు పట్టణంలో ప్రతి గడపకు వెళ్లి బొజ్జ రోశన్న గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే బొజ్జ రోశన్న తనయుడు కార్తీక్ రోశన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బద్వేలు పట్టణంలో బొజ్జ అరుణమ్మతోపాటు జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు.జనసేన నాయకులు తుడిమెల్ల మురళీక్రిష్ణ, వెంకటేశ్వర్లు, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, కొర్రపాటి సురేంద్ర, సీనియర్ న్యాయవాది లాయర్ ప్రసాద్, సింగసాని గురు రాజా, భూపాల్‌రెడ్డి, ఝాన్సీరాణి, షరీఫ్, కేవీసుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

'ఒక్కచాన్స్‌తో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు'

బద్వేలుటౌన్, ఏప్రిల్ 20: ఒక్క చాన్స్‌తో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపుకు కృషిచేయాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శంకర్‌రెడ్డి, వెంకటక్రిష్ణారెడ్డి, మాచుపల్లె లక్ష్మీదేవి, ఝాన్సీరాణి, జనసేన అధ్యక్షుడు రమేష్, బిగ్‌బాస్, నాగభూషణం, శివయ్యస్వామి,మిత్తికాయల రమణ పాల్గొన్నారు.

రోశన్న గెలుపుతో బద్వేలు ప్రగతి

బద్వేలు , ఏప్రిల్ 20 : ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కూటమి అభ్యర్థి బొజ్జారోశన్న భార్య అరుణమ్మ పట్టణంలోని అశోక్‌నగర్ తదితరచోట్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ, టీడీపీ ,జన సేన కూటమి అభ్యర్థి అయిన రోశ న్నకు కమలంగుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సింగసాని విజయ్, పీవీఎస్.ప్రసాద్, మురళిక్రిష్ణ, దద్దం వెంకటేశ్వర్లు, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, కొర్రపాటి సురేంద్ర, కోటపాటి వెంకటేష్, పెరుగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలూరులో ఇంటింటి ప్రచారం

కాశినాయన ఏప్రిల్ 20:ఎన్డీఏ కూటమి తరుపున బద్వేల్ ఎమ్మెల్యే బరిలోనిలిచిన బీజేపీ అభ్యర్థి బొజ్జా రోశన్నకు కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని టీడీపీ నాయకులు 98 పోలింగ్ బూత్ ఇన్‌చార్జి పి.పోలిరెడ్డి,బీజేపీ మండల కార్యదర్శి నారాయణరెడ్డి, బీజేఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉప్పలూరు పంచాయతీలోని పాత ఉప్పలూరు,కొత్తఉప్పలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించికరపత్రాలను పంచారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.